మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 212 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 2-11-2026 పేజీలు 15 వేల 5/-

ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దాం!

పంటలు వేయొద్దంటూ రైతులను సెల్ఫ్ డిక్లరేషన్ అడుగుతున్నారు

మూడు సార్లు రైతుబంధును ఎగ్గొట్టిన దుర్మార్గుడు రేవంత్: కేటీఆర్



ఆదిలాబాద్, నవంబరు 1: మీడియా టుడే

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, క్రాఫ్, కార్ఖానాలు అన్నింటికీ హాలిడేని ప్రకటించిన ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యాసంగిలో పంటలు వేయొద్దంటూ రైతులను సెల్ఫ్ డిక్లరేషన్ అడిగి.. వారిని మరణ శాసనం రాసుకోండంటూ ఆదేశించిన రాక్షసుడు రేవంత్‌రెడ్డి అని విరుచుకుపడ్డారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు గర్జన సభకు హాజరై ఆయన మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని 34 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆనాడు రాహుల్ గాంధీ, సీఎం మాట్లాడిన మాటల వీడియోలను సభా వేదికపై ప్రదర్శించారు. మూడు సార్లు రైతు బంధును ఎగ్గొట్టిన దుర్మార్గుడు సీఎం అని దుయ్యబట్టారు. ప్రేమియం కట్టకపోవడంతోనే రైతు బీమా పథకం ఆగిందని.. అప్పట్నుంచీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే 108 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థను సర్వనాశనం చేశారని.. లాభాల్లో ఉన్న సింగరేణిని బొగ్గు కుంభకోణంతో దివాలా తీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరించిందన్నారు. 'దేశానికి అన్నం పెట్టిన తెలంగాణకు ఇప్పుడెందుకు కరువు వచ్చింది. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే. ఈ యేడు గోదావరి నదిలోకి 750 టీఎంసీల వరద నీరు వచ్చినా ఉపయోగించుకోలేని అసమర్థుడు రేవంత్.. జూన్ 19న బీఆర్ఎస్ బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి లక్ష క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి వెళ్తున్నాయని చెప్పినా కాంగ్రెస్ సర్కారు పట్టించుకోలేదు. కరెంటు కోతలతో మోటార్లు, స్టార్టర్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. మొగోడు, మొనగాడు అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఏపీకి అక్రమంగా నీళ్లు వెళ్తుంటే ఎందుకు అడ్డుకోవట్లేదు. చంద్రబాబు తన నియోజకవర్గమైన కుప్పంకు నీరు తీసుకెళ్లాడు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టదు.. ఇదంతా ఉత్త డ్రామానే. ఎగురుకుంటూ మహారాష్ట్రకు పోయిన సీఎం సాధించిందేమీ లేదు' అంటూ ధ్వజమెత్తారు. రైతుబంధు ఆగి పోయింది. రాహుల్ గాంధీ బంధు మాత్రం కొనసాగుతూనే ఉందని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం ఢిల్లీ ఖాతాలో ఈఎంఐ వేస్తున్నాడని.. నెలనెలా ఢిల్లీకి డబ్బు మూటల సంచులు పంపి తన పదవిని రెన్యువల్ చేసుకుంటున్నాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల మంది కౌలు రైతులకు ప్రేమలేఖలు రాసిన రేవంత్.. వారిని నిండా ముంచేశారన్నారు. ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ బీజేపీకి చెందిన వారే కదా.. మరి ఎందుకు రేవంత్ రెడ్డిని ప్రశ్నించడం లేదని నిలదీశారు.

జ్ఞానేశ్ జైలుకే!

ప్రధాని మోదీ, అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదు

- 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీలో గళమెత్తిన ఇండి కూటమి నేతలు
- బీజేపీ చేస్తున్నది కేవలం ఓట్ల చోరీ కాదు.. ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం
- ఎన్నికల అక్రమాలతోనే మోదీ, షా ప్రధాని, హోంమంత్రి అయ్యారు
- అందరికీ అవకాశం ఉండే శివుడి బారాత్ వంటి దేశం కావాలి: రాహుల్
- మోదీ గద్దె దిగాల్సిందే: ఖర్గే.. యూపీ ఎన్నికల నుంచే బీజేపీ ఔట్: అఖిలేశ్
- ఢిల్లీలో భారీ ర్యాలీ.. ఒకే ఓపెన్‌టాప్ వాహనంలో నేతలు.. అనంతరం సభ
- రాంలీలా మైదానంలో ఖాళీ కుర్చీలు.. ఇండి కూటమిది ఫ్లాప్ షో: బీజేపీ



న్యూఢిల్లీ, నవంబరు 1: మీడియా టుడే

బీజేపీ ఓట్ల చోరీ, 'సర్' పేరిట అక్రమాల్లోభాగస్వామి అయిన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ జైలుకు వెళ్లక తప్పదంటూ ఇండి కూటమి కదం తొక్కింది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించింది. జ్ఞానేశ్‌కు ఉద్వాసన పలికే వరకు తమ పోరు ఆగదని స్పష్టం చేసింది. 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ఆదివారం ఇండి కూటమి ఢిల్లీలో మెగా ర్యాలీ, రాంలీలా మైదానంలో సభ నిర్వహించింది. ఇండి కూటమి నేతలంతా ఇందులో పాల్గొని బీజేపీ ఓట్ల చోరీపై తీవ్రస్థాయిలో గళమెత్తారు. ఆదివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి ప్రతిపక్ష నేతలు మింటో రోడ్, కన్నాట్ ప్లేస్ జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలోని రాంలీలా మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిపక్ష నేతలంతా ఒకే ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించారు. దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాల నేతలు, కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. 'ఓటు దొంగలు గద్దె దిగాలి. ఓటును కాపాడండి.. దేశాన్ని రక్షించండి' అంటూ నినాదాలు చేశారు. వారంతా చేరుకోవడంతో రాంలీలా మైదానం నిండిపోయింది.మైదానం వెలుపల కూడా పెద్ద సంఖ్యలో జనం నిలిచిపోయారు. పది లక్షల మంది వస్తారని ప్రతిపక్షాల నేతలు చెప్పినప్పటికీ.. రెండు లక్షల మంది వరకు వచ్చినట్టు అంచనా వేస్తున్నారు. మెగా ర్యాలీకి సారథ్యం వహించిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంకా గాంధీ, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా, సమాజ్‌వాదీ చీఫ్ అఖిలేశ్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, తృణమూల్ చీఫ్ మమతా బెనర్జీ, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తదితరులు సభలో ప్రసంగించారు.

మోదీ ప్రభుత్వం గద్దె దిగాలి: ఖర్గే


పోలీసులు, సీబీఐ, ఈడీ వంటి సంస్థలను చూపి బెదిరిస్తే.. ఇండి కూటమి బెదిరిపోదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఓట్ల చోరీ ద్వారా బీజేపీ ప్రజలను విడదీయాలని చూస్తోందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపినప్పుడే ప్రజాస్వామ్యాన్ని కాపాడగలుగుతామని, 'మోదీని తొలగించాలి.. ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి' అని పిలుపునిచ్చారు. ఇండి కూటమి పక్షాలతో పాటు పౌర సమాజం, విద్యార్థులు కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

విదేశీ శక్తులతో కలిసి కాంగ్రెస్ కుట్రలు

సర్ ప్రక్రియ సహేతుకమని సుప్రీం కోర్టు చెప్పింది

అరాచక శక్తుల కుట్రలను ప్రజలకు వివరిస్తాం: సంజయ్

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం: అర్వింద్



కరీంనగర్/జగిత్యాల, నవంబరు 1 మీడియా టుడే

విదేశీ శక్తులతో కలిసి కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారంకరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. విదేశీ శక్తులు, విదేశీ ఆర్థిక సాయంతో పెట్టిన బొద్దింక పార్టీ వాళ్లతో, నేహా బోరా వంటి అరాచక శక్తులతో కాంగ్రెస్ కలిసి కుట్రలు చేస్తోందన్నారు. అరాచక శక్తుల కుట్రలను ప్రజలకు వివరించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్‌లో ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్ ప్రక్రియ సహేతుకమని స్వయంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్రకు సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల, మెదక్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు జన సమీకరణ చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 5న కరీంనగర్‌లో నిర్వహించే మహాపాద యాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పాల్గొంటారని చెప్పారు.

కులగణనపై అసెంబ్లీ సమావేశం నిర్వహించండి

సీఎం రేవంత్‌రెడ్డికి కల్వకుంట్ల కవిత లేఖ



హైదరాబాద్, నవంబరు 1 : మీడియా టుడే

జనగణనలో ఓబీసీ కులగణన కాలమ్ చేర్చాలని కోరుతూ ప్రత్యేకంగా శాసన సభ, శాసన మండలి సమావేశాలు చేపట్టి తీర్మానం చేయాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఆమె బహిరంగ లేఖ రాశారు. జన గణనలో ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలంటూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు జనాభా దామాషా మేరకు ఫలాలు అందడం లేదని కవిత పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఓబీసీలు ఎంతమంది ఉన్నారనే దానిపై చట్టబద్ధమైన లెక్కలు లేకపోవడంతోనే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు.

ముంచుకొస్తున్న మురసు

ఒంగోలుకు530 కి.మీ. దూరంలో కేంద్రీకృతం

అర్ధరాత్రి తరువాత ఒంగోలుకు సమీపంలో తీరం దాటుతుందని అంచనా

- నేడు, రేపు దక్షిణ కోస్తా జిల్లాల్లో కుంభవృష్టి
- తీరం దాటే సమయంలో పెనుగాలులు
- రాయలసీమ జిల్లాల్లోనూ భారీ వర్షాలు
- ప్రధాన ఓడరేవుల్లో ఒకటో నంబరు హెచ్చరిక
- అర్నబ్ నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- తుఫాన్‌ను సమర్థంగా ఎదుర్కోవాలి
- అన్ని ముందస్తు సన్నద్ధత చర్యలు తీసుకోవాలి
- సీఎం ఆదేశాలు.. నేటి ఢిల్లీ పర్యటన రద్దు
- బుడమేరు సహా పలు వాగులకు వరద ముప్పు



విశాఖపట్నం, నవంబరు 1 మీడియా టుడే

రాష్ట్రాన్ని మరో తుఫాన్ ముప్పు వెంటాడుతోంది. అర్నబ్ తుఫాన్ దెబ్బ నుంచి కోలుకోకముందే 'మురసు' తుఫాన్ ముంచుకొచ్చింది. ఆగ్నేయ, నైరుతి బంగాళాఖాతంలో గల వాయుగుండం శనివారం అర్ధరాత్రి తరువాత తీవ్ర వాయుగుండంగా మారింది. ఇది ఆదివారం ఉదయానికి తుఫాన్‌గా బలపడింది. ఆ తరువాత నైరుతి, దానికి ఆనుకుని పశ్చిమ వాయవ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించింది. ఆదివారం రాత్రికి చెన్నైకి 420, నెల్లూరుకు 490 కి.మీ. తూర్పు ఆగ్నేయంగా, ఒంగోలుకు ఆగ్నేయంగా 530 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి సోమవారం ఉదయానికి తీవ్ర తుఫాన్‌గా బలపడనుంది. అనంతరం వాయవ్యంగా దిశ మార్చుకుని దక్షిణ కోస్తాకు సమీపంగా వచ్చి సోమవారం అర్ధరాత్రి తరువాత మంగళవారం తెల్లవారుజాములోగా నెల్లూరు, మచిలీపట్నం మధ్య ఒంగోలుకు సమీపంలో తీరం దాటనుంది. తుఫాన్ తీరం దాటే కేంద్రం మాత్రం శనివారం నాటి అంచనాలకు భిన్నంగా ఒంగోలుకు సమీపానికి మారినట్టు ఆదివారం రాత్రిభారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఆదివారం రాత్రి ప్రకటించింది. ఈ నేపథ్యంలో కోస్తా, దానికి ఆనుకుని ఉత్తర తమిళనాడు ప్రాంతానికి రెడ్ అలర్ట్ ప్రకటించింది. తుఫాన్ ప్రభావంతో ఆదివారం కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడా భారీవర్షాలు కురిశాయి. సోమవారం కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడా కుంభవృష్టి, తూర్పు, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అతిభారీ, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, కాకినాడ, అన్నమయ్య, కడప, నంద్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. ఈనెల మూడో తేదీన అల్లూరి సీతారామరాజు, కోనసీమ, ఎన్టీఆర్ జిల్లాల్లో కుంభవృష్టి, విజయనగరం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో అతిభారీగా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కడప, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, అనంతపురం జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సోమవారం నుంచి తీరం వెంబడి 100 నుంచి 110, అప్పుడప్పుడు 120 కి.మీ. వేగంతో పెనుగాలులు వీస్తాయని తుఫాన్ హెచ్చరిక కేంద్రం తెలిపింది. మత్స్యకారులు ఈ నెల నాలుగో తేదీ వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. కోస్తాలోని ప్రధాన ఓడరేవుల్లో ఒకటో నంబరు భద్రతా సూచిక ఎగురవేశారు. కాగా, మురసు ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు పంట ఉత్పత్తుల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

'మురసు' అంటే..

ఒక్కో తుఫాన్‌కు ఒక్కో దేశం పేరు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుత తుఫాన్‌కు భారత్ 'మురసు' అనే పేరు పెట్టింది. తమిళంలో మురసు అంటే 'పెద్ద ఢంకా' అని అర్థం. ప్రాచీన కాలంలో ఏదైనా విపత్తు లేదా ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ప్రజలను అప్రమత్తం చేయడానికి, ముఖ్యమైన ప్రకటనలు, హెచ్చరికలు, యుద్ధ సమాచారాన్ని వేగంగా చేరవేయడానికి ఢంకా/ డప్పు మోగించేవారు. ఇందులో వీర మురసు, న్యాయ మురసు, త్యాగ మురసు అనే మూడు రకాలు ఉండేవని చెబుతారు. వీర మురసును విజయం/ ఓటమిని సూచించడానికి, యోధులను సమీకరించడానికి యుద్ధాల సమయంలో (యుద్ధ భేరి) మోగించేవారు.

మోదీ రావణుడు.. మేం వానరసైన్యం!

మోదీని గద్దె దించేసి గుజరాత్‌కు పంపేస్తాం..

పేదలను లక్ష్యంగా చేసుకొనే ఓట్ చోరీ

ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లు తొలగించారు

మరో 7 కోట్ల ఓట్లు తీసేసి దొడ్డిదారిన అధికారంలోకి రావాలని కుట్ర: రేవంత్

జ్ఞానేశ్‌ను ఇంటికి పంపేసి ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలి: మహేశ్ గౌడ్

ఓటర్ల జాబితాలో అక్రమాలపై ఐదారేళ్లుగా రాహుల్ హెచ్చరిస్తున్నారు: భట్టి



న్యూఢిల్లీ, నవంబరు 1: మీడియా టుడే

మోదీ రావణుడు అని, ఆయన్ను గద్దె దించి.. గుజరాత్‌కు పంపేదాకా విశ్రమించేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోదీని ఓడించేందుకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ కార్యకర్తల రూపంలో వానరసైన్యం ఢిల్లీకి వచ్చిందన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని ఇండీ కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముందు తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులను ఉద్దేశించి రేవంత్ మాట్లాడారు. మోదీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు పేద ప్రజలను లక్ష్యంగా చేసుకొని వారి ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సీఈసీగా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించి ఇప్పటికే దేశంలో 13.5 కోట్ల ఓట్లు తొలగించారని.. రానున్న రోజుల్లో మరో 7కోట్ల ఓట్లు తొలగించి.. దొడ్డిదారిన అధికారంలోకి రావాలని బీజేపీ కుట్ర పన్నుతోందని రేవంత్ ఆరోపించారు. ఓట్ చోరీ ద్వారా మహారాష్ట్ర, బిహార్, బెంగాల్‌లో ఇప్పటికే బీజేపీ లాభపడిందని విమర్శించారు. తెలంగాణ బలాన్ని, గళాన్ని ఢిల్లీలో గట్టిగా వినిపించేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో 15వేల మంది కార్యకర్తలను ప్రత్యేక రైళ్లలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని.. కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరించి, రైళ్లను రద్దు చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు. "మీరు రైళ్లను ఆపగలిగారేమో కానీ, తెలంగాణ ప్రజల సంకల్పాన్ని ఆపలేకపోయారు.

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్

HMWSSB 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, నవంబర్ 01:

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఎవీజెూదీ 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గత 37 సంవత్సరాలుగా హైదరాబాద్ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంతో పాటు, మురుగునీటి నిర్వహణ సేవలను కల్పించడంలో HMWSSB కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. నగర అభివృద్ధి, ప్రజారోగ్యం, సమగ్ర ప్రగతికి బోర్డు అందించిన విశేష సేవలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు.హైదరాబాద్ నగరం నిరంతరం విస్తరిస్తున్న నేపథ్యంలో నీటి భద్రతకు, విలువైన జల వనరుల సుస్థిర నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఎల్‌నినో ప్రభావం, ఉత్పన్నమవుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మంచినీటి వనరులను పరిరక్షించేందుకు, గృహావసరాలకు సంబంధం లేని ఇతర అవసరాల కోసం మంచినీటి వినియోగాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ రోజు నుంచి 'డయల్ గ్రీన్ ట్యాంకర్ -- గ్రీన్ ట్యాంకర్ ఆపరేషన్స్' కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని ముఖ్యమంత్రి అభినందిస్తూ, సుస్థిర నీటి నిర్వహణ దిశగా ఇది సరైన సమయంలో చేపట్టిన కీలకమైన కార్యక్రమమని అభివర్ణించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డిను ఆయన అభినందించారు. ఎవీజెూదీకి అభినందనలు తెలియజేస్తూ, ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థలు, వాణిజ్య సంస్థలు తమ తోటల పెంపకం, నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని ఎతీమ్ఘవ ఔుర్‌వఘ్ఘవతీ మరింత విస్తృతంగా వినియోగించాలని కోరారు. దీనివల్ల మంచినీటిపై ఆధారపడటం తగ్గడంతో పాటు, అత్యవసర గృహావసరాలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చూడవచ్చని పేర్కొన్నారు. నీటి సంరక్షణను సమిష్టి బాధ్యతగా స్వీకరించాలని, సుస్థిరమైన,



నీటి భద్రత కలిగిన హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములై ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రజలకు, సంబంధిత భాగస్వాములందరికీ పిలుపునిచ్చారు.కోర్ అర్బన్ రీజియన్ జఖ=ఙ ప్రజలకు సేవలందించే లక్ష్యంతో ఎవీజెూదీ తన ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మధిరలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

పార్టీ శ్రేణులకు నామ దిశానిర్దేశం - గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలు, పట్టణాల అభివృద్ధి

మీడియా టుడే ఖమ్మం (అర్బన్) ఖమ్మం

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన ఆదివారం మధిర రూరల్, మున్సిపాలిటీ, ఎర్రుపాలెం మండలాల పార్టీ ముఖ్య నాయకులు, గ్రాడ్యుయేట్ ఎన్నికల ఇన్‌చార్జిలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నవంబర్ 6వ తేదీలోపు పూర్తిస్థాయిలో పూర్తి చేసి విజయవంతం చేయాలని నామా సూచించారు. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చే ప్రతి పిలుపును నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. పార్టీ నిర్ణయించిన కార్యాచరణకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీ కష్టకాలంలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఓటర్లను చైతన్యపరచడం, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదులో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడం, గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేలా పక్కా ప్రణాళికతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కర్ణాటకలో



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లోనూ ఓటమి పాలైందని పేర్కొంటూ, తెలంగాణలోనూ ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి అంతకంటే ఘోరంగా ఉందని వ్యాఖ్యానించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుని, రాబోయే ఎన్నికల్లో పకడ్బందీ వ్యూహంతో పనిచేయాలన్నారు. గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో విజయం చేజారినప్పటికీ ఏనుగుల రాకేష్ రెడ్డి నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజల మధ్యే ఉంటున్నారని నామ పేర్కొన్నారు. అలాంటి నాయకుడికి రాబోయే రోజుల్లో అండగా నిలిచి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించిన నామ.. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కమిషన్ల వ్యవహారమే నడుస్తోందని, ప్రజల ఆస్తులు, సొమ్మును దోచుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అంటేనే దోపిడీ అన్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. జిల్లాలో మంత్రుల ద్వారా జరిగిన అభివృద్ధి శూన్యమని వ్యాఖ్యానించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలు బీఆర్ఎస్ పక్షాన ఉన్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని, ఆ సమయంలో విద్యుత్, తాగునీరు, సాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని నామ వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు, కార్యకర్తలు నిరంతరం స్పందిస్తూ ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు, యువత, సీనియర్లు పరస్పర సమన్వయంతో ఒక టీమ్‌గా పనిచేయాలని, పార్టీ అధిష్ఠానం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నామా పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం ప్రతి ఒక్కరూ మరింత పట్టుదలతో పనిచేస్తూ మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మధిర రూరల్, మున్సిపాలిటీ, ఎర్రుపాలెం మండలాల కోఆర్డినేటర్లు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు బాధ్యులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు

తెలంగాణ భవన్ నుంచి ర్యాలీగా తరలివెళ్లిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

DCC అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నేతృత్వంలో భారీ సమీకరణ



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడేనవంబర్ 01 న్యూస్:

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC) పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లాయి. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద భారీగా సమీకృతమై అక్కడి నుంచి ర్యాలీగా రామ్‌లీలా మైదానానికి బయలుదేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం సాగిస్తోందని పేర్కొన్నారు.రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు రంగారెడ్డి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఢిల్లీకి చేరుకున్నారని తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకోవడం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఐక్యత, సమన్వయం, ఉత్సాహాన్ని చాటారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ విధానాలపై తమ నిరసనను తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు జిల్లా నాయకులు, కార్యకర్తలు అండగా నిలుస్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గ మాత ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా నూతన అధ్యక్షులు : దేశిరెడ్డి పుల్లారెడ్డి



మీడియా టుడే వలిగొండ నవంబర్ : 01

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ నూతన కమిటీ ఛైర్మెన్ గా ఎన్నికైన దేశిరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. ఆదివారం గ్రామ ప్రజలు నిర్వహించిన సమావేశంలో స్థానిక దుర్గా మాత ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా దేశిరెడ్డి పుల్లారెడ్డి, కమిటీ సభ్యులుగా మేరెడ్డి రామ లింగారెడ్డి, కేశబోయిన వెంకటేశం, బుంగపట్ల ప్రభాకర్, శంకర్, బాల్ రాజు, బాలేశ్వర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి ఉపసర్పంచ్ నిమ్మల కృష్ణ, వార్డు సభ్యులు, ఎర్ర శ్రీకాంత్, సారగాండ్ల ఎల్లయ్య,శంకరి సురేష్, బుంగపట్ల శేఖర్, బాలరాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా రైతు సంఘం మహాసభలు విజయవంతం చేయండి: వైవి

నడిగూడెం, నవంబర్01 మీడియా టుడే :



నవంబర్ 15 ,16 ,17 ,18 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు ఆల్ ఇండియా రైతు సంఘం 36వ మహాసభలు విజయవంతం చేయాలని ,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఆదివారం మండలంలోని శ్రీరంగాపురం, చాకిరాల, రామాపురం, ఈకే పేట, తెల్లబెల్లి, గ్రామా ల్లో ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్నారని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు , రైతు చట్టాలపై, కెమెరా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు,చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోనున్నారని, 15వ తారీఖున లక్ష మందితో భారీ ఊరేగింపు జరుగుతుందని, ఈ మహాసభల విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వీరాంజనేయులు తెలిపారు

శ్రీ ఎర్రమ్మ తల్లికి ఘనంగా మొక్కులు సమర్పణ

2009 నుంచి కొనసాగుతున్న ఆనవాయితీ

దసరా తర్వాత రెండో ఆదివారం ప్రత్యేక పూజలు

ములుగు జిల్లా ఏటూరునాగారం,
నవంబర్01(మీడియా టుడే)

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో శ్రీ ఎర్రమ్మ తల్లి ఆలయం వద్ద భక్తులు తమ మొక్కులను భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ అనంతరం వచ్చే రెండో ఆదివారం శ్రీ ఎర్రమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది.2009 సంవత్సరం నుంచి స్థానిక భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఈ సంప్రదాయం నిరంతరంగా కొనసాగుతున్నట్లు భక్తులు తెలిపారు. గతంలో ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, నెలకు ఒకరు లేదా ఇద్దరు చొప్పున, సంవత్సరానికి పలువురు ప్రమాదాలకు గురవుతున్న పరిస్థితులు ఉండేవని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు, భక్తులు కలిసి ఒక కమిటీగా ఏర్పడి, శ్రీ ఎర్రమ్మ తల్లి ఆశీస్సులు పొందేందుకు ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా మొక్కులు చెల్లించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అప్పటి నుంచి ప్రతి ఏడాది దసరా పండుగ ముగిసిన తర్వాత రెండో ఆదివారం భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకొని తమ మొక్కులను చెల్లిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. సంప్రదాయం ప్రకారం మొక్కులు సమర్పించి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఆదివారం జరిగిన కార్యక్రమంలో మహిళలు, పురుషులు, చిన్నారులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా సామగ్రితో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు, పూలు, పండ్లు తదితర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వంగూరి నాగేశ్వరరావు, అర్చకులు సూర్యనారాయణ, వలస శ్రీనివాస్, గుర్రపు రంగయ్య, చెన్న తిరుపతి, కర్ర రవీందర్, వార్డు సభ్యులు నాగరాజునల్లే బోయిన కోటయ్య ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు గారు అమ్మవారికి తన వంతుగా కానుక అందించారు తదితరులు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఎర్రమ్మ తల్లి పట్ల తమకు అపారమైన విశ్వాసం ఉందని, ప్రతి సంవత్సరం ఈ ప్రత్యేక రోజున మొక్కులు చెల్లించడం తమ కుటుంబ సంప్రదాయంగా మారిందని పలువురు భక్తులు తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పాల్గొని ఈ ఆనవాయితీని కొనసాగించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.భక్తుల విశ్వాసం, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా 2009 నుంచి కొనసాగుతున్న శ్రీ ఎర్రమ్మ తల్లి మొక్కుల సమర్పణ కార్యక్రమం ఈ ఏడాది కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.



ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం.

ములుగు జిల్లా నవంబర్01(మీడియా టుడే)



ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు ములుగు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి నిర్వహించాలని ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

ఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు

సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో



రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 01 న్యూస్:

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగబద్ధ హక్కుల సంరక్షణతో పాటు ప్రజల ఓటు హక్కును కాపాడాలనే లక్ష్యంతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC), ఇండియా కూటమి పిలుపు మేరకు ఆదివారం న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన భారీ మహాధర్నాలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ మహాధర్నా కార్యక్రమంలో ఢిల్లీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి యేల్మెటి అమరేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు బోయినీ శంకర్ యాదవ్, డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు ధన్‌రాజ్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు చల్లా బాల్‌రెడ్డి, సరికొండ జగన్, పహాడీషరీఫ్ డివిజన్ అధ్యక్షులు యూసుఫ్ ఖాద్రి, రాణాప్రతాప్, హైమద్ బామ్, గోవర్ధన్ రెడ్డి, పాండు రంగారెడ్డి, శ్రీశైలం, సురేందర్ రెడ్డి, అశోక్, జహంగీర్, ఫజల్, బిలాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఢిల్లీ రాంలీలా మైదాన ధర్నాకు తరలివెళ్లిన మహేశ్వరం కాంగ్రెస్ శ్రేణులు

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా భారీగా తరలింపు

కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (KLR) ఆధ్వర్యంలో పాల్గొననున్న నాయకులు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే
నవంబర్ 01 న్యూస్:

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లాయి.మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (KLR) ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని వినిపించనున్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటనున్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమంలో వేము నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన KLR

- మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



సన్నాయి హనుమంతరావు । జాయింట్ బ్యూరో
రంగారెడ్డి జిల్లా । మీడియాటుడే నవంబర్ 01 న్యూస్:

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహిస్తున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ కాంగ్రెస్ నేత వేము నరేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖూ= గారు వేము నరేందర్ రెడ్డి గారిని ఆత్మీయంగా కలిసి పలు విషయాలపై మాట్లాడారు. ఈ భేటీలో నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, కార్యకర్తల ఐక్యత, ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చేపడుతున్న కార్యక్రమాల గురించి చర్చించినట్లు తెలిపారు.ఖూ= గారితో పాటు మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన పలువురు డివిజన్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూడా వేము నరేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ అభివాదాలు తెలియజేశారు.ఛలో ఢిల్లీ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల సమష్టి భాగస్వామ్యం, నాయకుల మధ్య ఆత్మీయ కలయిక పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో రాస్తారోకో

మచ్చాపూర్‌లో రాస్తారోకో నిర్వహించిన

ఎంసీపీఐ(యూ) నాయకులు,కార్యకర్తలు

పాలడుగుల నాగరాజు,
మీడియా టుడే,వరంగల్
జిల్లా స్టాఫ్ రిపోర్టర్



ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గీసుకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మచ్చాపూర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి కనకం సంధ్య, సహాయ కార్యదర్శి గూడ సురేష్,జిల్లా నాయకులు బండి బుచ్చయ్య,డివిజన్ కమిటీ సభ్యులు సోమిడి రవి, సోమిడి సాంబయ్య,మండల కమిటీ సభ్యులు జక్కుల రాజు,జిట్టి రాజు,మెట్టుపల్లి కుమారస్వామి, పులిచేరి సుధాకర్, కూసం రాజయ్య, చిర్ర సారయ్య, రంజిత్,ఖలీల్, కుమారస్వామి, ఫక్రుద్దీన్, పెండ్యాల లలిత,వాసం కవిత,శాంతమ్మ, సౌందర్య, వెంకటమ్మ, కవిత, సుధారాణి, వసంత,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

బోదులబండజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఘనంగా పూర్వవిద్యార్థులసమ్మేళనం

నేలకొండపల్లి నవంబర్ 1
మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి మండల పరిధిలోని బోదులబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం1975-1976వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కున్నారు. తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో కొంత బాధపడ్డారు. కేవలం ఒకే ఒక్క ఉపాధ్యాయుడు కె నరసింహారావుఉన్నారు ఆయన్ను పిలిచి శాలువా కప్పి ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలు అందజేసి సత్కరించారు. పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థం పాఠశాలకు మైకును బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఈరిటైడ్ సబ్ ఇన్స్పెక్టర్ తోట వెంకటరావు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు లింగ వెంకటరామిరెడ్డి.ఏ రామదాసు.జడ.వెంకటనారాయణ.తుమ్మల శివరామకృష్ణ. కే మల్లయ్య.రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి వై రామారావు. భాస్కరరావు.తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య



మంథని, నవంబర్ 01 (మీడియా టుడే):
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా అందించే దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పరిషయ్య అన్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన పరిచయ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీ లో అడ్మిషన్ పొందిన విద్యార్థులందరూ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ తరగతులకు హాజరై విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు పొందిన సర్టిఫికెట్లు రెగ్యులర్ విధానంలో చదివిన విద్యార్థుల సర్టిఫికెట్లతో సమాన విలువ ఉంటుందని ఆయన తెలిపారు.కావున అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులందరూ రెగ్యులర్ గా కౌన్సిలింగ్ తరగతులకు హాజరు కావాలన్నారు. అలాగే అంబేద్కర్ యూనివర్సిటీ కి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియను పరీక్షల విధానాన్ని, కౌన్సిలింగ్ తరగతుల షెడ్యూల్ ను పై తరగతికి అర్హత పొందడానికి సంబంధించిన అర్హత నియమావళికి సంబంధించిన విషయాలను సమగ్రంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కౌన్సిలర్ ముకుందం, అమర్నాథ్, రామకృష్ణ, రజిత, శేఖర్, కృష్ణ, సిబ్బంది రాజు, సురేష్ , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ మంత్రివర్యులు వనమా పుట్టినరోజు వేడుకలు

-ఖమ్మం జిల్లా మున్నూరు కాపు నాయకులు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :



మాజీమంత్రి మున్నూరు కాపు గౌరవ పెద్దలు,వనమా వెంకటేశ్వరరావు 82 వ పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నగరంలో వారి నివాసం వద్ద అంగరంగ వైభవంగా వారి కుటుంబ సభ్యులు మరియు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావును కలిసి వారికి బోకే అందించి శాలువ కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసిన ఖమ్మం జిల్లా మున్నూరు కాపు ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్దన రావు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్ నగర నాయకులు కాశం వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నిండు నూరేళ్ళు ఆనందంగా ఆరోగ్యముగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వెన్కేపల్లి గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మేడ వేణి వెంకటయ్య

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 1



సైదాపూర్ మండల కేంద్రంలోనితెలంగాణలోని మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం ఉపాధి మరియు చేపల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల గ్రామాలలో మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు జరిగాయి. వెన్కేపల్లి గ్రామంలో పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్, ఏం శ్రీనివాస్,ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మేడ వేణి వెంకటయ్య, ఉపాధ్యక్షులు భాష బోయిన లింగయ్య, కార్యదర్శి రాయిశెట్టి రఘుపతి, పాలకవర్గ సభ్యులు తూటీ శ్రీకాంత్, వస్తాదుల బాలయ్య, తూటీ వేణు, లంక సిరి శ్రీకాంత్, గాజరవేణి మల్లయ్య, రావిశెట్టి ఐలయ్య, మత్సకార బీమా మరియు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం వంటి పథకాలకు ప్రభుత్వము సంఘాల ద్వారా అమలు చేస్తుంది. చేపల ఉత్పత్తి కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర పల్లి గ్రామ సర్పంచి రాయిశెట్టి చంద్రయ్య, రాయిశెట్టి తిరుపతి, లంక సిరి రాజు, తూటీ మహేష్, లంక సిరి శ్రీరాములు,తూటీ ఓదెలు, మేడ వేణి నరేష్, బొల్లి శ్రీనివాస్,

కూకట్‌పల్లి నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్పల్లి, నవంబర్ 01
.(మీడియా టుడే ప్రతినిధి)



ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ, INDIA కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటు బచావో -- దేశ్ బచావో' భారీ బహిరంగ సభకు గ్రాజజ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో కూకట్‌పల్లి నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు , యువజన కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లి ఉత్సాహంగా పాల్గొన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, గ్రాజజ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ తదితర ముఖ్య నాయకుల సమక్షంలో జరిగిన ఈ సభలో ఓటు చోరీని అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు తమ సంఘీభావాన్ని చాటుకున్నాయి. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు.

కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి

పరంగల్ సిటీ, నవంబర్ 1, మీడియా టుడే



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిధిలో జిల్లా స్థాయి అధికారులు రెవెన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయిలో మండల స్థాయి అధికారులు ప్రజావాణి లో పాల్గొని నిర్వహిస్తారని, ఈ ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటన ద్వారా తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి



సూర్యాపేట / హుజూర్‌నగర్, నవంబర్ 01. మీడియా టుడే:
తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ విమర్శించారు. ఆదివారం పట్టణంలోని శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను ఇతర అవసరాలకు మళ్లించే ప్రయత్నాలు జరుగు తున్నాయని ఆరోపించారు. సంవత్సరాల తరబడి కార్మికులు సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసుకున్న వివిధ క్లెయిమ్‌లకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రమాద మరణాలు, సహజ మరణాలు, ఇతర సంక్షేమ పథకాల కింద రావాల్సిన ఆర్థిక సహాయం సకాలంలో అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేస్తున్న కార్మికుల సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం 2026 జూలై 22న ప్రకటించినప్పటికీ, ఆ పథకాల ద్వారా కార్మికులకు అందాల్సిన ప్రయోజనాలను ఇకపై ఏ విధంగా, ఎవరి ద్వారా అమలు చేస్తారనే విషయాన్ని ఇప్పటివరకు స్పష్టం చేయలేదని ప్రశ్నించారు. పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం మాత్రమే కాకుండా, వాటి స్థానంలో కార్మికులకు సంక్షేమ ప్రయోజనాలు అందించే ప్రత్యామ్నాయ విధానాన్ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు సమాధానం చెప్పాలని, కార్మికుల సంక్షేమ ప్రయోజనాల అమలుపై నెలకొన్న అయోమయాన్ని తొలగించాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులకు వివరించాల్సిన అవసరం ఉందని, కార్మికుల హక్కులు, సంక్షేమ నిధుల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ఎండగడుతూ భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొమర రాజు, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తఫా, టౌన్ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, టౌన్ కోశాధికారి కంచుపాటి రాంబాబు, కమిటీ సభ్యులు ఉప్పల వెంకన్న, కలకొండ వీరస్వామి, కస్తాల శాంతయ్య, తురక నరేష్, నాగేంద్రబాబు, కృష్ణ, బాబా, జానీ, సైదులు, సల్మాన్, నరసింహారావు, నాగుల్ మీర, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు జేఏసీ సమరశంఖం

ప్రగతినగర్ పాఠశాల ఆటస్థలాన్ని కాపాడాలని ఉద్యమం

ఈ నెల 7న విద్యార్థులు, తల్లిదండ్రులతో భారీ ర్యాలీకి పిలుపు

మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి,పన్నాల వివేకానంద రెడ్డి (నవంబర్, 01):

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని పరిరక్షించడంతో పాటు విద్యార్థుల ఆటస్థలానికి భద్రత కల్పించేందుకు ప్రగతినగర్‌లో జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైంది. సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాదాపు 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న 3,000 గజాలకు పైగా విస్తీర్ణంలోని ఆటస్థలాన్ని కాపాడేందుకు ఆదివారం జేఏసీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పాఠశాల స్థలంపై భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలు, బెదిరింపులు, అనధికార జోక్యాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఇందుకోసం సంబంధిత ప్రభుత్వ రికార్డులను సేకరించి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని తీర్మానించారు. పాఠశాల స్థలాన్ని ప్రభుత్వ ఆస్తిగా అధికారికంగా గుర్తించి, తగిన రక్షణ చర్యలు చేపట్టాలని కోరాలని నిర్ణయించారు.

7న విద్యార్థులు, తల్లిదండ్రులతో భారీ ర్యాలీ

ప్రభుత్వ పాఠశాల భూమి, ఆటస్థల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 7వ తేదీ శనివారం భారీ ర్యాలీ నిర్వహించాలని జేఏసీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ వెంకట



రామయ్య, మేడే శ్రీనివాస్, రామచందర్ నాయక్, ఏ.వి. రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాల వెంకటేశ్వరరావు, సైదా రెడ్డి, లక్ష్మీనరసింహ, శ్రీకృష్ణ మల్లికార్జునరెడ్డి, సంతోష్, ఎల్ల స్వామి, శివ నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, వేణుబాబు, శ్రీకాంత్, యశోవర్ధన్, రామ్మోహన్ నాయక్, రాంబాబు, మాధవరావు, మాధవులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

CEC జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 1

రాహుల్,గాంధీ,నేతృత్వంలో ఢిల్లీ రాంలీలా మైదానం లో చేపట్టిన మహా మార్చ్ కి మద్దతుగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో, జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశురాం, సుంకరి రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, ఒగ్గు రమేష్, చందా రాజు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసాల రామస్వామిమాట్లాడుతూ;దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను బలహీనపరిచే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి రావాల్సిన ప్రభుత్వం, ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును నష్టం కలిగించే పరిస్థితులు ఎందుకు సృష్టిస్తోందనిప్రశ్నించారు .ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజల ఓటే ప్రభుత్వాల అధికారానికి పునాది అని పేర్కొన్నారు. అలాంటి ఓటు హక్కును కాపాడాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తన స్వతంత్రతను నిరూపించుకోవాల్సిన సమయంలో, దాని పనితీరుపై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందనే విమర్శలకు ఎన్నికల సంఘం తన పారదర్శక చర్యలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.జజుజ జ్ఞానేష్ కుమార్‌ను ఉద్దేశించి ఎన్నికల సంఘం అనేది కేంద్ర ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, అది భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటైన స్వతంత్ర సంస్థ అని గుర్తుంచుకోవాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనాల కంటే రాజ్యాంగం, ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలే అత్యున్నతమని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం కల్పించడంలో విఫలమైతే ఆ పదవిలో కొనసాగడానికి నైతిక హక్కు ఏమిటని ప్రశ్నించారు. జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ా×= ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులను ప్రమాదంలోకి నెట్టకూడదు. ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయడం పేరుతో నిజమైన భారతీయ పౌరుల ఓట్లను తొలగించే పరిస్థితి ఏర్పడితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఒక పౌరుడి ఓటు తొలగించే ముందు సరైన విచారణ, స్పష్టమైన కారణం, నోటీసు, అభ్యంతరాలు తెలిపే అవకాశం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ఓటర్లలో భయాందోళనలు సృష్టించే పరిస్థితికి కారణం కాకూడదన్నారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్ల తొలగింపునకు సంబంధించిన ప్రకటనలు చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఓట్లలో ఎంతమంది అనర్హులు? ఎంతమంది నిజమైన ఓటర్లు? ఎంతమంది విదేశీ అక్రమచొరబాటుదారులుగా గుర్తిం చబడ్డారు? ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? ఎంతమందిని బహిష్కరించారు? అనే ప్రశ్నలకు గణాంకాలతో సహా సమాధానం చెప్పాలని నిలదీశారు. కోట్లాది ఓట్లు తొలగిం చామని చెప్పడం సులభమే కానీ, ఆ తొలగింపునకు సంబంధించిన పూర్తి ఆధారాలు ప్రజల ముందుంచడం ప్రభుత్వ బాధ్యతఅనిఅన్నారు.ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టపరమైన మార్పులపై కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, నియామక ప్రక్రియలో రాజకీయ ఆధిపత్యానికి అవకాశం కల్పించే విధానాలను సమీక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన చట్టపరమైన రక్షణలు, జవాబు దారీతనం విషయంలోనూ పారదర్శకత ఉండాలన్నారు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుంచుకునే విధానాన్ని విడనాడాలని, ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను గౌరవించాలని హితవు పలికారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై ఉందన్నారు.దేశ ప్రజల ఓటు హక్కుతో రాజకీయం చేయడం మానుకోవాలి. ఓటు హక్కు ఎవరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడినది కాదు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఒక్క అర్హుడి ఓటు తొలగినా అది ప్రజాస్వామ్యానికి జరిగిన నష్టమే. అందుకే అర్హులైన ప్రతి పౌరుడి ఓటును కాపాడాలని, ా×= ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, తొలగించిన ఓట్ల పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని, జజుజ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో, దేశవ్యాప్తంగా సాగుతున్న ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజల ఓట్లను కాపాడేంత వరకు, రాజ్యాంగాన్ని రక్షించుకునే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో; యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, గొడుగు మానస, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, లింగారావు, తిరుపతి రెడ్డి, అజయ్, రమేష్, ప్రవీణ్, అశోక్, ప్రశాంత్, నాగరాజు, జావిద్, అస్రఫ్, చందు, రాకేష్, సంపత్, వెంకటేష్ కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ సమరభేరి

ఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' నినాదంతో భారీ నిరసన

డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా శ్రేణుల సంఘీభావం

మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,పన్నాల వివేకానంద రెడ్డి, (నవంబర్ 01) :

ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా శ్రేణులు మద్దతుగా నిలిచాయి. ఏఐసీసీ పిలుపు మేరకు దేశ రాజధాని ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' భారీ నిరసన ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ నేతృత్వంలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు డిమాండ్

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై న్యాయ విచారణ చేపట్టాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, దేశంలోని ప్రతి పౌరుడి ఓటు హక్కుకు రక్షణ కల్పించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

జిల్లా శ్రేణులతో కలిసి వజ్రేశ్ యాదవ్:

తోటకూర వజ్రేశ్ యాదవ్ నేతృత్వంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీలో



పాల్గొని పార్టీ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేపట్టిన పోరాటాన్ని క్షేత్రస్థాయిలోనూ కొనసాగించాలని కాంగ్రెస్ శ్రేణులు ఈ సందర్భంగా పిలుపునిచ్చాయి.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

కోదాడ 34వ వార్డులో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన -మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ.

కోదాడ, నవంబర్ 01 (మీడియా టుడే)-:

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని 34వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన 22 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర, పాండుతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణంలో అన్ని వార్డుల్లో ఉన్న పేదలందరికీ త్వరలోనే మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాసరావు, ఇన్చార్జి కమిషనర్ శ్రీనివాస్, శివ, రాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అనిత, చిలుముల వెంకటేష్, తోట శ్రీను, ఏసు పాదం, కట్టేబోయిన శ్రీను, రాముడు, పుల్లయ్య, కృష్ణమూర్తి, సత్యవతి, రమేష్,

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు డ్రైవ్‌కు విశేష స్పందన

బర్కత్‌పురా హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా ఓటరు నమోదు కార్యక్రమం

అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 1 కాచిగూడ,రాబోయే శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ బర్కత్‌పురా లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు డ్రైవ్ అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది.బీఆర్ఎస్ బర్కత్‌పురా డివిజన్ ఇంచార్జి డాక్టర్ బి. శిరీష ఓంప్రకాశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ బద్దుల ఓంప్రకాశ్ యాదవ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని అనేకమంది పట్టభద్రులు, యువతీయువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తమ విద్యార్హత పత్రాలను అందించి ఓటర్లుగా పేర్లను నమోదు చేసుకున్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది: కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి. శేష్ నారాయణ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన సాధనమని స్పష్టం చేశారు. డిగ్రీ లేదా దానికి సమానమైన అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, చైతన్యవంతమైన సమాజ నిర్మాణంలో పట్టభద్రుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు. అర్హత ఉన్న ఏ ఒక్క గ్రాడ్యుయేట్ కూడా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకుండా ఉండిపోకూడదని పిలుపునిచ్చారు.కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ శిరీష, డాక్టర్ ఓంప్రకాశ్ యాదవ్ మాట్లాడుతూ... స్థానిక పట్టభద్రులకు ఓటరు నమోదులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ఫారాలు నింపడం నుండి ఆన్‌లైన్ అప్‌లోడ్ వరకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని. అంబర్ పేట నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు ఆర్.ఎల్.వి. ప్రసాద్, డాక్టర్ విజయ్ మోహన్, డాక్టర్ బసవరాజ్, పిల్లి యాదయ్య, సి. శ్రీకాంత్, రాఘవేంద్ర కులకర్ణి, మొలుగు చంద్రశేఖర్ రెడ్డి, డి. రాజ్‌కుమార్, కుర్రి కిరణ్, కే. శ్రవణ్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక నివాసితులు, పట్టభద్రులు మరియు కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి

సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి : మంద రవి



వర్ధన్నపేట, అక్టోబర్ 1నవంబర్ మీడియా టుడే

వర్ధన్నపేట సెంటర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎంసీపీఐయు వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపిస్తూ, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని, వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సర్ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని, ఉద్యమకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజాస్వామ్య వ్యవస్థను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లను ఓటరు జాబితాల నుంచి తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌ను ఉపయోగించుకుంటూ, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అమలు చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, తెలంగాణలోనూ సుమారు 80 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని నాయకులు ఆరోపించారు. ఈ చర్యల వల్ల అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన పౌరుల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం రాజ్యాంగ హక్కులకు భంగం కలిగించడమేనని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు విమర్శించారు. ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం, వారిపట్ల విచక్షణారహితంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే తక్షణమే సర్ ప్రక్రియను రద్దు చేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, యువకులు, రైతులు, ఇతర ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బత్తిని కుమారస్వామి,ఉడుత గణేష్ మండల కమిటీ సభ్యులు ఉడుత గణేష్ గజ్జల రాజు అశోక్ , ఉడుతబిక్షపతి మంద రాజు వీరమల్ల కిరణ్ యాదగిరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తితోనే సమాజంలో సమూల మార్పు

పార్టీ బలోపేతానికి ప్రతి మహిళా నాయకురాలు - ప్రతి సైనికురాలిగా పనిచేయాలి : మారవేణి దివ్య

ఇల్లంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 01

: ఇల్లంతకుంట మండల మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహణ -- గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణ --ప్రణాళిక సిద్ధం చేసిన భారతీయ జనతా పార్టీ మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు మారవేణి దివ్య భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చాను ఇల్లంతకుంట మండలంలో మరింత బలోపేతం చేయడంతో పాటు, మహిళలను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులను చేసి, పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలక భాగస్వాములుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో మహిళా మోర్చా మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు .2026 నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఇల్లంతకుంట మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా సంస్థాగత నిర్మాణం, నూతన కార్యవర్గం ఏర్పాటు చేసారు గ్రామస్థాయిలో పార్టీ విస్తరణ, మహిళల సమస్యలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలోకి తీసుకెళ్లడం, భవిష్యత్తులో చేపట్టాల్సిన రాజకీయ, సామాజిక కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు మహిళా మోర్చా కమిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టీ ఈ సమావేశంలో ఇల్లంతకుంట మండల మహిళా మోర్చా కమిటీని పటిష్టంగా నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ కోసం పనిచేస్తున్న మహిళా నాయకురాళ్లకు వారి అనుభవం, సామర్థ్యం, పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని వివిధ , బాధ్యతలు అప్పగించే అంశంపై చర్చించారు. మహిళా మోర్చా మండల కమిటీలో ప్రతి ఒక్కరికీ సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ, గ్రామ స్థాయిలో కూడా మహిళా నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించారు .మహిళా మోర్చా అనేది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదని, మహిళల హక్కులు, గౌరవం, ఆత్మగౌరవం, భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం పనిచేసే శక్తివంతమైన వేదికగా నిలవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా మహిళా మోర్చా నాయకురాళ్లు చొరవ తీసుకోవాలని నిర్ణయించారు. మారవేణి దివ్య మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ మహిళలకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తూ, మహిళా సాధికారతకు నిరంతరం ప్రాధాన్యత ఇస్తోందని మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే రాజకీయ చైతన్యం, సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంబన ఎంతో అవసరమని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక సాధికారత, ఆరోగ్యం, విద్య, భద్రత కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలోని మహిళలకు వివరించాల్సిన బాధ్యత మహిళా మోర్చా నాయకురాళ్లపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి మహిళకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటి ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగడానికి అవకాశాలు కలుగుతున్నాయని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, పేద కుటుంబాల మహిళలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.గ్రామగ్రామాన మహిళా మోర్చా విస్తరణే లక్ష్యంఇల్లంతకుంట మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా మోర్చా కార్యకలాపాలు చురుకుగా సాగాలని మారవేణి దివ్య ఆకాంక్షించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, మహిళా సమస్యలపై పోరాటాలు, సామాజిక సేవా కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని పిలుపునిచ్చారు గ్రామాల్లో మహిళలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, మహిళల భద్రత, ఉపాధి, ప్రభుత్వ పథకాల అమలు వంటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని నిర్మించడమే మహిళా మోర్చా ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని, మహిళలు తమలోని నాయకత్వ లక్షణాలను వెలికితీసి ప్రజా జీవితంలో ముందుకు రావాలని కోరారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సమావేశానికి సీనియర్ నాయకులు మాట్లాడుతూ మహిళా మోర్చా బలోపేతానికి మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టే మహిళా నాయకురాళ్లు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు మహిళా మోర్చా కార్యకర్తలందరూ వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా ఐకమత్యంతో పనిచేయాలని, పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మహిళా శక్తిని సంఘటితం చేసి, గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు బలమైన నాయకత్వాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు



భవిష్యత్తు కార్యాచరణపై చర్చ

సమావేశంలో రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా మోర్చా సమావేశాలు నిర్వహించడం, మహిళలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, మహిళా సమస్యలపై వినతిపత్రాలు సమర్పించడం, పార్టీ సభ్యత్వ కార్యక్రమాలను విస్తరించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు.మహిళా మోర్చా నాయకురాళ్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు. మహిళల హక్కులు, గౌరవం, అభివృద్ధి, సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తూ ఇల్లంతకుంట మండలంలో మహిళా మోర్చాను ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనూరు ముత్తక్క, మాజీ మండల అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మామిండి హరీష్, మాజీ మండల అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్, దాసరి శ్రీనివాస్, బెజ్జెంకి అశ్రిత, మారవేణి రాజు శ్రీశైలం, అజయ్ తదితర బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్లు, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీ ర్యాలీలో పాల్గొన్న వి జగదీష్ గౌడ్, దొడ్ల వెంకటేష్ గౌడ్

శేరిలింగంపల్లి నియోజక వర్గం







ఆల్విన్ కాలనీ ఆల్విన్ కాలనీ నవంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి)

ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన 'చలో ఢిల్లీ' మెగా ర్యాలీ, బహిరంగ సభకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,



శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో డ్రగ్స్ కలకలం.. ఇద్దరు అరెస్ట్!

10.50 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం.. రూ.1.26 లక్షల విలువైన మత్తు పదార్థాలు పట్టివేత

బెంగళూరుకు చెందిన సలోజ్ నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడి

పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం పోలీసుల గాలింపు

అమీన్‌పూర్, నవంబర్ 1 (మీడియా టుడే):



అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. బీరంగూడ సోమవారం మార్కెట్ బస్‌స్టాప్ సమీపంలో అక్టోబర్ 31న విశ్వసనీయ సమాచారంతో దాడి చేసిన పోలీసులు హృతిక్ డి. పాటిల్ (26), సిద్ధార్థ్ (25)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 10.50 గ్రాముల ఎండీఎంఏ,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మత్తు పదార్థాల విలువ సుమారు రూ.1.26 లక్షలుగా పోలీసులు వెల్లడించారు.ప్రాథమిక విచారణలో నిందితులు బెంగళూరుకు చెందిన సలోజ్ వద్ద ఎండీఎంఏ కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. పరారీలో ఉన్న సలోజ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 787/2026తో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. అరెస్టయిన ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మండడి ప్రవీణ్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ అజయ్‌కు అరూరి రమేష్ జన్మదిన శుభాకాంక్షలు

శాలువాతో సత్కరించి అభినందించిన మాజీ ఎమ్మెల్యే.

పర్వతగిరి, నవంబర్ 1 మీడియా టుడే



పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా వారియర్ చిన్నపెల్లి అజయ్ జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా వేదికగా నిరంతరం చురుకుగా పనిచేస్తూ, పార్టీ కార్యక్రమాలు, నాయకుల సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అజయ్ చేస్తున్న కృషిని అరూరి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, రాజకీయంగా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జి సయ్యద్ మసూద్, మాజీ సొసైటీ చైర్మన్ ఎం. మనోజ్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, పలువురు మండల నాయకులు పాల్గొని చిన్నపెల్లి అజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గజ్వేల్ లో ఇస్కాన్ ప్రతినిధులకు రామకోటి సంస్థ ఘన సత్కారం

ఆధ్యాత్మిక చైతన్యానికి ఇస్కాన్ చేస్తున్న కృషి అమోఘం

ముంబాయి ఇస్కాన్ నుండి ప్రారంభమైన ప్రచారం రథం

రామకోటి సేవలకు ప్రశంసల జల్లు భగవద్గీతతో సత్కారం

గజ్వేల్ నవంబర్ 01మీడియా టూ డే



భగవంతుని సేవకు మించిన సంపద మరొకటి లేదని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ధర్మమార్గంలో నడవాలని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. హిందూ ధర్మం ఆధ్యాత్మిక విలువల ప్రచారంలో భాగంగా ముంబయి ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు గ్రామగ్రామాన ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇస్కాన్ రథ ప్రతినిధులకు రామకోటి రామరాజు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించడంతో పాటు సీతారాముల చిత్రపటం రామకోటి పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవంతుని నామస్మరణకు కొంత సమయం కేటాయించాలని ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మానవతా విలువలు భక్తిభావం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఇస్కాన్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ప్రచారం అభినందనీయమని తెలిపారు. అనంతరం ఇస్కాన్ ప్రతినిధులు మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు అమోఘమని కొనియాడారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ద్వారా భక్తిభావాన్ని ధర్మ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించి భగవద్గీత పుస్తకాన్ని అందజేసి గౌరవించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి.

తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంగ సాయికృష్ణ యాదవ్

పర్వతగిరి నవంబరు 1, మీడియా టుడే



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్, పర్వతగిరి మండలానికి చెందిన వంగ సాయికృష్ణ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బీఆర్ఎస్ నాయకులు తమ పదేళ్ల పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, నిరుద్యోగం, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాల్లో అనేక ప్రశ్నలు మిగిల్చిందని విమర్శించారు. ముఖ్యంగా వేల కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, ప్రాజెక్టు ప్రణాళిక, నిర్మాణం, వ్యయంపై కాగ్ నివేదికలో ప్రస్తావించిన అంశాలకు గత పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ, నియామక పరీక్షల నిర్వహణలో జాప్యంతో నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కొందని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి సౌకర్యాలు, రుణాల సమస్యలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం, అభివృద్ధి కార్యక్రమాలపై గత ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుల సంక్షేమానికి రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. అలాగే గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ తదితర నియామక ప్రక్రియలు, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపడుతోందన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ నిర్మాణ సహాయం అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. సామాజిక సంక్షేమంలో భాగంగా పింఛన్లు, అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులకు సూటి ప్రశ్నలు

పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని వంగ సాయికృష్ణ యాదవ్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ నివేదికలో ప్రస్తావించిన అంశాలకు ఎవరు సమాధానం చెబుతారని, నిరుద్యోగ యువత ఎదుర్కొన్న సమస్యలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల భారం, ప్రాజెక్టుల నిర్వహణపై ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత గత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.రాజకీయ విమర్శలు చేయడం కంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, వారి సమస్యలను పరిష్కరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనను, ప్రస్తుత ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు బేరీజు వేసుకుంటారని, ప్రభుత్వ పనితీరుకు సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పనులే కొలమానాలని వంగ సాయికృష్ణ యాదవ్ అన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమం

ఢిల్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

ఓటు చోరీని అడ్డుకుని రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

వర్ధన్నపేట నవంబర్ 1 మీడియా టుడే.

దేశంలో ఓటు హక్కు పరిరక్షణ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువల కాపాడటమే లక్ష్యంగా ఏఐసీసీ పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ బచావో--దేశ్ బచావో' భారీ ర్యాలీ, బహిరంగ సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా రామ్‌లీలా మైదానానికి చేరుకుని బహిరంగ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావడంతో బీజేపీ నాయకుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్రమైనదని, అలాంటి రాజ్యాంగానికి బీజేపీ పాలనలో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేళ్ల నాటి మనువాద భావజాలాన్ని తిరిగి తీసుకు రావాలనే ఉద్దేశంతోనే రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఓటు హక్కు కల్పించారని, ఆ వర్గాల ఓట్లను ప్రభావితం చేసే కుట్రలో భాగంగానే ఓటు చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, ఓటు చోరీని అడ్డుకునేందుకు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపునకు ప్రజల నుంచి



విశేష స్పందన లభించిందని, లక్షలాది మంది తరలిరావడంతో ఢిల్లీ నగరం ఉద్యమ నినాదాలతో మారుమోగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో పాటు పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజ్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల అన్న సమారాధన ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్









కూకట్ పల్లి, నవంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి కెపిహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ 2లో ఆదివారం అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్



ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సినీ నటులు శ్రీకాంత్, ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నవంబర్ 1, 2026 నుంచి జనవరి 1, 2027 వరకు నిరంతరాయంగా అన్న సమారాధన కొనసాగనుంది. మొదటి రోజు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ సొజన్యంతో అన్నదానం నిర్వహించడంతో పాటు స్వయంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం వడ్డించారు. అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొనడం పవిత్రమైన బాధ్యత అని, స్వాముల ఆశీస్సులు సమాజ శ్రేయస్సుకు దోహద పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, శ్రీనివాస గోవిందా, పాదం సూర్య, బండారి రమేష్, సుభాష్, స్థానిక నాయకులు, అయ్యప్ప భక్తులు, పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

విద్యార్థి ,యువకుల పోరాటాలు పాలకులను ప్రశ్నించే ప్రజా ఉద్యమాలు కావాలి

సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం .బాల నరసింహ

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (నవంబర్ 1):

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ,అఖిలభారత యువజన (ఏఐవై ఇ) ఉమ్మడి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శుల సమావేశంలో బాల నరసింహా మాట్లాడుతూ ఈ దేశంలో పేదలకు విద్య అందని ద్రాక్ష గానే మిగిలిందని ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ కు పత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించినప్పుడే మరియు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ,అధ్యాపక , ఇతర శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసినప్పుడు పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు ,గురుకుల పాఠశాల మరియు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్య పరుస్తూ , ప్రశ్నపత్రాల లీకేజీలకు పాల్పడుతూ కుట్ర పడుతుందని దీనిని విద్యార్థులు సమైక్య పోరాటాలతోనే నివారించాలని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో స్కాలర్షిప్లు ,ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను సకాలంలో పేద విద్యార్థులకు అందే విధంగా విద్యార్థి, యువజన సంఘాలు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా స్త్రీ విద్య హక్కుల కోసం ప్రభుత్వం పై పోరాటం చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత ఉపాధి కోసం ఆయా జిల్లాలలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే పోరాట శక్తులుగా విద్యార్థి ,యువజన సంఘాలు కృషి చేయాలని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలను రాజకీయ పరంగా కాకుండా విద్యార్థులను పరిశోధనల వైపు మళ్ళించాలని అన్నారు.దేశం లో నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తూ విద్యారంగాన్ని ప్రైవేటీకరణ దిశగా



నడిపించే విధానాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యమాలను మరింత బలవపీఠం చేయాలని విద్యార్థి యువజన సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండపల్లి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్ కుమార్ , రమేష్,మధు గౌడ్, లక్ష్మణ్ బసవరాజ్, రాజశేఖర్ , ప్రవీణ్, భరత్, శివ ,నరేష్, శ్రీకాంత్, కృష్ణ ,ఉదయ్ కుమార్, పరమేష్ ,సంతోష్ ,జగన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు

టీం ఏబీఆర్ ప్రత్యేక కార్యక్రమం

అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలనే లక్ష్యంతోటీం ఏబీఆర్ ఆధ్వర్యంలో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించారు.అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి సూచనల మేరకుటీం ఏబీఆర్ ప్రత్యేక ప్రతినిధులు రేవంత్ రాథోడ్, బోడ హరి, అంగోతు శంకర్ ఆధ్వర్యంలో పట్టభద్రులను నేరుగా కలిసి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.వ్యవసాయ కుటుంబాలకు చెందిన పట్టభద్రులు, వ్యాపారవేత్తలు, గృహిణులను వారి ఇళ్ల వద్దే కలిసి అవసరమైన వివరాలు సేకరించి ఓటరు నమోదుకు సహకరించారు .సమయాభావం, అవగాహన లోపం కారణంగా ఏ ఒక్క పట్టభద్రుడూ ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ప్రతినిధులు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

భట్రాజు కుల బందువులందరూ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

భాస్కరుని నరేందర్ రాజు హైదరాబాదు జిల్లా 1

భట్రాజు సంఘం అధ్యక్షులు మరియు కాంటెస్ట్ కార్పోరేటర్

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే నవంబర్ 01:రామన్నపేట,ప్రతినిధి

హైదరాబాద్ జిల్లా 1 బట్రాజు సంఘం అధ్యక్షులు భాస్కరుని నరేందర్ రాజు ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎమ్మెల్సీ ఓటరు నమోదు గూర్చి కేంద్రంలో కొనసాగుతున్న పట్టభద్రుల ఓటరు నమోదు భట్రాజులు ఎంతమంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకున్నారు వివరాలు మరియు అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించే విధంగ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్రాజు కుల బందువుల ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవాలనీ భట్రాజు కుల బాంధవులు తెలిపారు. 1).పాస్పోర్ట్ సైజ్ ఫోటో(సాఫ్ట్ కాపి)2). డిగ్రీ సర్టిఫికెట్ (సాఫ్ట్ కాపీ)3). ఆధార్ నెంబర్ మరియు చిరునామా4). ఓటర్ కార్డ్ నెంబర్..సెల్:-9849333990 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రకాష్ రాజు, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి జయమ్మ, గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ రాజు, ఉపాధ్యక్షులు సత్యం రాజు, కార్యదర్శి రఘుపతిరాజు,మహిళా ఉపాధ్యక్షురాలు తిరుమలమ్మ, ఆర్గనైజింగ్ శ్వేత,ఈసీ మెంబర్ రామ మల్లేశ్వరి పాల్గొన్నారు.

ఓట్ చోర్ దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

మీడియా టుడే అచ్చంపేట (నవంబర్ 1):



ఓట్ చోర్ దేశ్ బచావో అన్న నినాదంతో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమానికి మద్దతుగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ గారికి మద్దతుగా ఓట్స్ చోర్ దేశ్ బచావో అన్న నినాదంతో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు హాజీపూర్ చౌరస్తాలో దేశ్ కు బచావో నినాదంతో జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేయాలి అని చెప్పి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం, చారగొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాశన్న యాదవ్, మాజీ కౌన్సిలర్ గౌరీశంకర్, అప్ప శివ, విష్ణువర్ధన్ రెడ్డి, ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, ఉమామహేశ్వర డైరెక్టర్ పవన్ కుమార్, మైలారం మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, కన్యతండ సర్పంచ్ చందర్ నాయక్, లక్ష్మాపూర్ సర్పంచ్ శక్రు నాయక్, ఉపసర్పంచ్ బొల్లంపల్లి రమేష్,బల్మూరు ఎస్సీ సెల్ తగురం రమేష్, లింగాల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, చారగొండ అధ్యక్షులు గరిటి శివ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి గోరేటి శివ, సెక్రెటరీ చందన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు

కోస్గి మీడియా టుడే నవంబర్ 01

రాబోయే మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల (ఎమ్మెల్సీ) నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ఉద్యోగులు, పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోస్గి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు పిలుపునిచ్చారు. ఆదివారం కోస్గి పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటు నమోదు కేంద్రంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టభద్రుల నుంచి ఫాం-18 దరఖాస్తులను స్వీకరించి, ఓట్లను నమోదు చేశారు.ఈ సందర్భంగా వెంకట్ నర్సిములు మాట్లాడుతూ, నవంబర్ 6, 2026 లోపు అర్హులైన ప్రతి ఒక్కరూ ఫాం-18 నింపి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

అమిత్ షా తలపెట్టిన మహా పాదయాత్రని జయప్రదం చేయండి

భూపాలపల్లి/ గణపురం

మీడియా టుడే నవంబర్ 1



గణపురం మండల కన్వీనర్ మంద మహేష్ కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘాన్ని అవహేళన చేయడాన్ని ఈ దేశంలో విధ్వంసాన్ని సృష్టించడాన్ని వ్యతిరేకిస్తూ రేపుకేంద్ర హోం శాఖ మంత్రి గౌరవనీయులు అమిత్ షా తలపెట్టిన మహా పాదయాత్ర విజయవంతం చేయగలరు బిజెపి గణపురం మండల పార్టీ కన్వీనర్ మంద మహేష్ అన్నారురేపు హైదరాబాద్ నిజాం కాలేజ్ ఏ విధంగా ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి ముంజ జహి మార్కెట్ ఎక్స్ రోడ్ వరకు జరుగు మహా పాదయాత్రను విజయవంతం చేయగలరుఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేశెట్టి గోపాల్ జిల్లా కార్యదర్శి మాదాస్ మొగిలి గౌడ్ బిజెపి నాయకులు చెలుమల్ల ప్రవీణ్ సోమ దామోదర్ ఎన్ని ఇండ్ల సమ్మయ్య వేముల రమేష్ మామిడి శెట్టి సాంబశివుడు

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి నవంబర్ 1 , మీడియా టుడే

హైదరాబాద్‌లో నిర్వహించిన గృహప్రవేశ వేడుకల్లో పర్వతగిరి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన గృహ యజమానులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాంటెస్టెడ్ జెడ్పీటీసీ జాటోత్ శ్రీనివాస్ నాయక్‌తో పాటు సర్పంచులు దేవి మంగ్య నాయక్, జంప నాయక్, నారాయణపురం గ్రామ సర్పంచ్ జాంప నాయక్ సోదరుడి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రొల్లకల్, నారాయణపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సొసైటీ డైరెక్టర్ ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు మోహన్ నాయక్, బీసీ సెల్ నాయకుడు నాగపురి లింగం, ఎస్సీ సెల్ మండల నాయకుడు బోట్ల వెంకన్న, పెద్దతండ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహ యజమానులను శాలువాలతో సన్మానించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గృహప్రవేశ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి.

అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా బాల్నే రాజు ఎన్నిక

పర్వతగిరి నవంబరు1 మీడియా టుడే



అఖిల భారత పోస్టల్ ఎంప్లాయ్ వరంగల్ డివిజనల్ సెక్రటరీగా వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, కల్లెడ గ్రామానికి చెందిన పోస్ట్‌మాస్టర్ బాల్నే రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ రీజినల్ స్థాయిలో నిర్వహించిన సమావేశంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు మహమూద్ ఖాదర్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో ఆయనను ఈ పదవికి ఎన్నుకున్నారు.ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజనల్ సెక్రటరీ బాల్నే రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు, పోస్టల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ సీతారాం, నాయకులు అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. బాల్నే రాజు డివిజనల్ సెక్రటరీగా ఎన్నిక కావడంపై పలువురు పోస్టల్ ఉద్యోగులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

వాఫిల్స్ స్పాట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి, నవంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి శివాలయం దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'వాఫిల్స్ స్పాట్'ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ పారిశ్రామికవేత్తలను అభినందిస్తూ, నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన కూకట్‌పల్లి యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.

వరంగల్ ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమంపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



కోదాడ, నవంబర్ 01 (మీడియా టుడే)-:

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 2, 3, 4, 33వ వార్డుల్లో స్థానిక పార్టీ నాయకులతో కలిసి పట్టభద్రులను కలిసి ఓటు నమోదు ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు. దీనిపై పలువురు పట్టభద్రులు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు నాయకులు చందు, 3వ వార్డు కృష్ణయ్య, 4వ వార్డు శ్రీధర్, 33వ వార్డు అబ్బు నాయకత్వం వహించగా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంపేట ఉపేందర్, 16వ వార్డు ఇన్‌చార్జి షేక్ కరీముల్లా బాబా, 35వ వార్డు ఇన్‌చార్జి బత్తుల ఉపేందర్, చలిగంటి వెంకట్, కందుల శ్రీకాంత్, పొదిల క్రాంతి, సైదులు, జానీ, సైదాబీ, సతీష్, గోరే మియా, షేక్ కాజా, మీరా, లాజర్, నసీర్, చీమ శీను, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లను సందర్శించిన ప్రొఫెసర్ బృందం

కోనసాగుతున్న వరల్డ్ హెరిటేజ్ క్యాంపెయిన్

క్షేత్ర పర్యటనలో భాగంగా కోటగుళ్ళు సందర్శన



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే నవంబర్ 1

గణపురం మండలం వరల్డ్ హెరిటేజ్ క్యాంపెయిన్ లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ను పరిశోధక బృందం సందర్శించారు. ప్రొఫెసర్ పాండురంగారావు నేతృత్వంలో ఈ బృందం కోట గుళ్ళు ను సందర్శించి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. బృందం సభ్యులు ఆలయ శిల్ప సంపదను ఆస్వాదించారు. నిర్మాణం ,ఆలయ ప్రాముఖ్యత తదితర అంశాలను ప్రొఫెసర్ పాండురంగారావు వారికి వివరించారు. అనంతరం హెరిటేజ్ బృందం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇంటాక్ నుండి శ్రీధర్ రావు, పురావస్తు శాఖ ఫోర్ మెన్ బాబు, సెక్యూరిటీ నల్లగొండ రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

పెద్ద దేవులపల్లిలో వైభవంగా లింగమంతుల స్వామి విగ్రహ ప్రతిష్ఠ



త్రిపురారం నవంబర్1 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామంలో ఆదివారం యాదవ కులస్తుల ఆధ్వర్యంలో లింగమంతుల స్వామి, గంగ, పార్వతి, చౌడమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. యాజ్ఞికులు అనుముల శరత్ బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపనను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యాదవ కులస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది

ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకూడదు.

న్యూఢిల్లీలో 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి.

వర్ధన్నపేట నవంబర్ 1, మీడియా టుడే



ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు న్యూఢిల్లీలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు వ్యతిరేకంగా నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూళ్ల రవి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ కుల్ల యాకాంతం, దమ్మన్నపేట సర్పంచ్ దుబ్బ అంజయ్య, ల్యాబర్తి ఉపసర్పంచ్ సంకినేని గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ సంస్థల నిర్వీర్యంపై పోరాటమే లక్ష్యం

బషీర్‌బాగ్ నుండి ఎం.జె. మార్కెట్ వరకు అమిత్ షా


'మహా పాదయాత్ర'కు తరలనున్న చిలుకూరు యువత మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పారెల్లి మహేష్



చిలుకూరు, నవంబర్ 1 మీడియా టుడే

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో రేపు (నవంబర్ 2) హైదరాబాద్‌లో బషీర్‌బాగ్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి మోజాంజాహి మార్కెట్ వరకు మధ్యాహ్నం 3:00 గంటలకు జరగబోయే చారిత్రాత్మక "మహా పాదయాత్ర"కు చిలుకూరు మండలం నుండి యువతీ యువకులు స్వచ్ఛందంగా తరలివెళ్తున్నట్లు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా పారెల్లి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడ్డారు:ఐ రాజ్యాంగ సంస్థలపై దాడి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియపై అసత్య ఆరోపణలు చేస్తూ, దర్యాప్తు సంస్థల ప్రతిష్టను కాంగ్రెస్ దిగజార్చుతోంది. ఎన్నికల కమిషన్‌ను అప్రతిష్ట పాలు చేయడం: ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతను ప్రశ్నించడం ద్వారా కాంగ్రెస్ తన ఓటమి భయాన్ని కప్పిపుచ్చుకుంటోంది.ఐ యువతకు అన్యాయం: నిరుద్యోగులకు ఇచ్చిన జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి హామీలను కాంగ్రెస్ పూర్తిగా విస్మరించింది.రాజ్యాంగ సంస్థల పరిరక్షణ కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి చిలుకూరు మండలంలోని ప్రతి గ్రామం నుండి యువత, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి రేపటి అమిత్ షా పాదయాత్రను విజయవంతం చేయాలని పారెల్లి మహేష్, కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, రామినేని నరసింహా వర్మ, మండల ఉపాధ్యక్షులు తిప్పిరి శెట్టి బసవయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని శ్రీను మోదుగు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నాగ చారి, దుస్సా వెంకటరాజు, బుడిగ వీరబాబు, కట్టెకోల్ల వెంకన్న, మీసాల మార్కండేయ తదితరులు పాల్గొన్నారు

మిర్యాలగూడలో సందడి చేస్తున్న ఎగ్జిబిషన్



మిర్యాలగూడ, నవంబర్ 1 (మీడియా టుడే):

మిర్యాలగూడ సాగర్ రోడ్డులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ పక్కన ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వయసుల వారికీ ఆహ్లాదక రమైన వినోదాన్ని అందిస్తూ ఈ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన జెయింట్ వీల్ సందర్శకుల దృష్టిని ఆకర్షిస్తోంది. అలాగే వివిధ వినోదపు రైడ్‌లు పిల్లలకు ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. నీటి ప్రవాహాన్ని తలపించే అందమైన దృశ్యాలు, ప్రకృతి అందాలను ప్రతిబింబించే భారీ చిత్రాల అలంకరణలు సందర్శకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్లిన అనుభూతిని కలిగిస్తున్నాయి. రాత్రివేళల్లో రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో జలపాత దృశ్యాలు మరింత అందంగా కనిపిస్తున్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చేవారికి ఫొటోలు దిగేందుకు, సరదాగా సమయం గడిపేందుకు ఈ ప్రాంగణం అనువైన వాతావరణాన్ని అందిస్తోంది. స్థానిక ప్రజలు, ముఖ్యంగా పిల్లలు ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి వినోదాన్ని ఆస్వాదిస్తున్నారు. మిర్యాలగూడలో కుటుంబ సమేతంగా కొంత సమయం ఆనందంగా గడపాలనుకునే వారికి ఈ ఎగ్జిబిషన్ ఒక ఆకర్షణీయమైన సందర్శన ప్రదేశంగా మారింది. కావున పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిబిషన్ యాజమాన్యం పేర్కొంది.

ఘనంగా నకిరెకంటి మొగులయ్య పుట్టినరోజు వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, నవంబర్ 01:రామన్నపేట,ప్రతినిధి

ఆది వారం రోజు రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య పుట్టిన రోజు సందర్భంగా రామన్నపేట సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని బిజెపి పార్టీలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని కార్యకర్తల ందరూ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ,స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, నకిరేకల్ టౌన్ అధ్యక్షులు గర్రె మురళి,చిట్యాల టౌన్ అధ్యక్షులు గుండాల నరేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు కట్ట యాదయ్య, జనరల్ సెక్రటరీలు జంగిలి సత్యనారాయణ,బెజ్జంకి శివకుమార్ ,సీనియర్ నాయకులు మన్యం పద్మా రెడ్డి,జల్ల లక్ష్మీనారాయణ, శనగొండ భిక్షమాచారి, మండల కార్యదర్శి గన్నెబోయిన మధు, వీరమల్ల సత్యనారాయణ,యువ మోర్చా అధ్యక్షుడు బాత్క నరేష్,కిసాన్ మోర్చా అధ్యక్షులు,మచ్చ మహేష్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు రాపోలు రమేష్,అంశాల అనిల్, మద్దెలపూరి ఐలయ్య, బద్దుల మల్లేష్,తిరుపాల మల్లేష్,ఐలాపురం అశోక్, ముగ్గు నరసింహ,చల్ల కార్తీక్ రెడ్డి,సిలువేరు తిరుమలేష్,వెంకన్న కిట్టు, బండమీది సుధాకర్,రవి సైదులు,రామన్నపేట మండల ంలో వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో విధ్వంసం సృష్టించే 'మున్నేరు

-పాలేరు లింక్ కెనాల్' జీవోలను వెంటనే రద్దు చేయాలి -- శాస్త్రీయ ప్రత్యామ్నాయాలు వదిలేసి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గం

- తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల డిమాండ్

మున్నేరు పాలేరు లింక్ కెనాల్ బాధిత రైతుల సమావేశంలో 'మున్నేరు రైతు రక్షణ కమిటీ' ఏర్పాటు

మీడియా టుడే.. టీవీ రమణ

(మండల కేంద్రం) నవంబర్ 1, 2026:

ప్రజాస్వామ్యంలో పాలకులను గద్దెనెక్కించేది ప్రజల సంక్షేమాన్ని కాపాడటం, వారి జీవనోపాధిని పరిరక్షించడం కోసం మాత్రమేనని, కానీ క్షేత్రస్థాయి వాస్తవాలను, శాస్త్రీయ అధ్యయనాలను, ప్రజా ఆకాంక్షలను పక్కనబెట్టి 'మున్నేరు-పాలేరు లింక్ కెనాల్' పేరుతో ఏజెన్సీలో ప్రభుత్వం ఏకపక్ష విధ్వంసానికి ఒడిగడుతోందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల తీవ్రంగా ధ్వజమెత్తారు.?గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించిన మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ బాధిత రైతుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్వ జంపాల మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతమైన గార్ల మండలాన్ని, అక్కడి మూలవాసులను శాశ్వత సంక్షోభంలోకి నెట్టేలా జీవో 98, జీవో 7 లను తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ లింక్ కెనాల్ నిర్మాణం వల్ల వందలాది ఎకరాల పచ్చని సాగుభూములు ధ్వంసమై చిన్న, సన్నకారు గిరిజన రైతులు రోడ్డున పడతారని, భూగర్భ జలాలు ఇంకిపోయి పరివాహక ప్రాంతం తీవ్ర తాగునీటి కటకటను ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క మున్నేరు, ఇంకోవైపు సీతారామ కాలువ, మరోపక్క లింకు కాలువ... ఈ మూడింటి మధ్య గార్ల ఏజెన్సీ ప్రజలను త్రిభుజాకార జలసంధిలో బంధించి అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతికే దుస్థితికి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రభుత్వానికి నిజంగానే నీటిని తరలించాలనే సదుద్దేశం ఉంటే ఏజెన్సీని ముంచకుండానే అనేక శాస్త్రీయ ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. సీతారామ కాలువ వెళ్లే డోర్నకల్ వద్ద మున్నేరుపై లిఫ్ట్ ఏర్పాటు చేసి పాలేరుకు నీటిని ఎత్తిపోయ వచ్చని, లేదా నాగార్జున సాగర్ ఎడమ కాలువ వెళ్లే ఖమ్మం వద్ద మున్నేరుపై లిఫ్ట్ ఏర్పాటు చేసి నీటిని మళ్లించుకోవచ్చని సూచించారు. వీటికంటే అత్యంత ప్రాధాన్యమైనది, గత 80 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న నాగార్జున సాగర్ లోని చారిత్రక 'ముల్కనూరు-మున్నేరు రిజర్వాయర్' అని గుర్తుచేశారు. గార్ల మండలం ముల్కనూరు వద్ద అలిగేరు, పాఖాలేరు సంగమం వద్ద ఈ రిజర్వాయర్ నిర్మిస్తే 60 వేల ఎకరాలకు గ్రావిటీ ద్వారా సాగునీరు అందడమే కాకుండా, ఖమ్మం, ఇల్లందు, మహబూబాబాద్ పట్టణాలకు శాశ్వత తాగునీరు లభిస్తుందని, ఖమ్మం నగరానికి వరద ముప్పు తప్పుతుందని వివరించారు. ఈ రిజర్వాయర్ మిగులు జలాలను పాలేరుకు మళ్లించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరుతుందని అన్నారు.?ఇన్ని అద్భుత ప్రత్యామ్నాయాలను గాలికొదిలేసి నిరుపేద గిరిజనులపై అధికార బలాన్ని ప్రదర్శిస్తూ మున్నేరును మృతుల దిబ్బగా మార్చే ప్రయత్నం చేస్తే చైతన్యవంతమైన గార్ల గడ్డపై ప్రజాగ్రహం ఉద్యమరూపం దాల్చక తప్పదని విశ్వ జంపాల హెచ్చరించారు. రైతులను కాపాడుకోవడానికి మరియు జీవో 98, జీవో 7 లను రద్దు చేయించడం కోసం పోరాటాన్ని ముమ్మరం చేయడానికి సమావేశంలో బాధిత రైతులు ఏకగ్రీవంగా 'మున్నేరు రైతు రక్షణ కమిటీ'ని ఎన్నుకున్నారు.?మున్నేరు రైతు రక్షణ కమిటీ కన్వీనర్ గా మూడు హరినాయక్, గౌరవ న్యాయ సలహాదారుగా ప్రముఖ న్యాయవాది విశ్వ జంపాల, కో-కన్వీనర్లుగా శీలంశెట్టి రమేష్, గూగులోత్ మంగ్య, బాదావత్ సేవ్య, భూక్య హనుమంతు, బాదావత్ గోపి, భూక్య రాజు, గూగులోత్ శివాజీ, భూక్య శంకర్, సోమ శ్రీకాంత్, నల్లపాటి మురళి, అవునూరి సుందర్, లక్ష్మీ శెట్టి శ్రీనాథ్, బాదావత్ రమేష్, బాదావత్ చంటి, గూగులోత్ వీరన్న, భూరీక్యా సురేష్, మూడు నందులాల్, మూడు వీరన్న, మూడు సురేష్, బానోత్ రమేష్, గిన్నారపు మురళి తారకరామారావు, తాళ్ళూరి శ్రీను లను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్నేరు పాలేరు లింక్ కెనాల్ రద్దయ్యేంత వరకు కమిటీ ఆధ్వర్యంలో న్యాయస్థానాల్లోనూ, క్షేత్రస్థాయిలోను పోరాటాలు కొనసాగిస్తామని మున్నేరు రైతు రక్షణ కమిటీ నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రైతు రక్షణ కమిటీ నేతలతో పాటు బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారుఇట్లు, మున్నేరు రైతు రక్షణ కమిటీగార్ల మండలం.

జనగణనలో బౌద్ధ మతంగా నమోదు చేసుకోవాలి

- బౌద్ధులంతా జనగణనలో బౌద్ధ మతం, మహర్ కులంగా నమోదు చేసుకోవాలి

- బౌద్ధ ప్రజలకు భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు ఘడ్వాలే ప్రభాకర్ పిలుపు



జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు గీసుగొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమాగాని సౌజన్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి శ్రీనివాస్‌తో పాటు పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలు, డివిజన్ల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తదితరులు ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

బౌద్ధ మతాన్ని నమోదు చేసుకునే ప్రతి ఒక్కరూ బుద్ధ విహార్‌లకు వచ్చి ధమ్మ కార్యక్రమాల్లో పాల్గొనాలని, బుద్ధుని ఆశయాలను భావితరాలకు అందించాలని అన్నారు.బౌద్ధ సమాజంలో ఐక్యత, చైతన్యం పెంపొందించడంతో పాటు అంబేద్కర్ ఆశయాలు, బుద్ధుని ధమ్మాన్ని ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బౌద్ధ ప్రజలు పాల్గొన్నారు.కుల గణన సర్వే లో ఎలాంటి వివరాలు నమోదు గోడ పత్రికలు విడుదల చేశారు .

ఓటు చోరీ నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి బయలుదేరిన గీసుగొండ కాంగ్రెస్ నాయకులు

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్

ఓటు చోరీ నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి బయలుదేరిన గీసుగొండ కాంగ్రెస్ నాయకులు



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు గీసుగొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమాగాని సౌజన్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మనపెల్లి శ్రీనివాస్‌తో పాటు పరకాల నియోజకవర్గంలోని వివిధ మండలాలు, డివిజన్ల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తదితరులు ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్‌కి ఘన సన్మానం


ఖమ్మం నవంబర్ 01 మీడియా టుడే:



మృదు స్వభావి,సౌమ్యుడు, యదార్థవాది, దానకర్ణుడిలా చెదరని చిరునవ్వుతో ఆర్థిక అభిమానురాగాలుపంచుతూ అజాత శత్రువుగా పేరు పొందిన కురివెళ్ల ప్రవీణ్ కుమార్ గారు. ఖమ్మం మున్నేరు వరదల కష్టకాలంలో నిరాశ్రయులకు చేదోడు వాదోడుగా నిలిచారు. విద్యారంగంపై ఎనలేని మక్కువతో రేపటి భావిభారత పౌరులైన వేల విద్యార్థులకు వివిధ ప్రోత్సాహక కార్యక్రమాలు చేసిన గొప్ప వ్యక్తి, వ్యాపార వర్గానికి ఆదర్శం సేవా తత్పరుడు కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ గారిని దిగుమతి శాఖ ఈసీ సభ్యులు సారిక పాపారావు, మల్లెల అప్పారావు, రంగేళి రమణ, సిరికొండ వెంకటేశ్వర్లు, రావుల శ్రీనివాసరావు, జుట్టుకొండ చైతన్య, బాలసన్మధ కుమార్ మరియు చాంబర్ ఈసీ సభ్యులు మాటేటి కిరణ్ కుమార్, రాయపూడి రవికుమార్, హరీష్ కుమార్ లు సన్మాన పత్రం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

దిల్లీలో కాంగ్రెస్ నిరసన: తరలివెళ్లిన కోస్గి కాంగ్రెస్ నేతలు

కోస్గి మీడియా టుడే నవంబర్ 01:



దేశ రాజధాని న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు కోస్గి మండలానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు దిల్లీ చేరుకున్నారు. దేశంలో జరుగుతున్న 'ఓట్ చోరీ' కి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కోస్గి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో దిల్లీకి తరలివెళ్లారు. ఓట్ల అక్రమాలను అడ్డుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఈరోజు దిల్లీ వేదికగా నిర్వహించే భారీ నిరసనలో వీరంతా చురుగ్గా పాల్గొననున్నారు.దిల్లీ విమానాశ్రయం చేరుకున్న సందర్భంగా కోస్గి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గ్రూప్ ఫోటో దిగి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

జంపన్న వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా!

ఎమ్మార్వో జగదీష్ ఆదేశాలతో రంగంలోకి అధికారులు.. ఇసుక వాహనం పట్టివేత

మీడియా టుడే, ఏటూరునాగారం:



ములుగు జిల్లా ఏటూరునాగారం మండల పరిధిలో జంపన్న వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనంపై రెవెన్యూ అధికారులు నిఘా పెట్టారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించిన ఎమ్మార్వో జగదీష్ ఆదేశాల మేరకు, రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో రెవెన్యూ అధికారి ఆరే కిరణ్ ఇసుక రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు సమాచారం. పట్టుబడిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ంఒ+ 37 4718గా గుర్తించారు.జంపన్న వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలింపును అరికట్టేందుకు అధికారులు నిఘా మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా చేపడితే సహించేది లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడటమే కాకుండా, సహజ వనరులకు కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.అక్రమ ఇసుక రవాణాపై అధికారులు నిరంతరం నిఘా కొనసాగిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.గమనిక: వాహనంపై తీసుకున్న తదుపరి చర్యలు, ఇసుక రవాణాకు అనుమతులు ఉన్నాయా లేదా అనే వివరాలు అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

బస్తీ దావఖానాలో వైద్య సిబ్బంది లేరాయే

పేద ప్రజలకు వైద్యం కరువాయే జనసేన నాయకులు: కొల్లా శంకర్





కూకట్పల్లి, నవంబర్ 1 (మీడియా టుడే ప్రతినిధి)

కెపిహెచ్‌బి కాలనీలోని 4వ ఫేజ్ బస్తీ దవాఖానలో ఎదురవుతున్న తీవ్ర ఆరోగ్య సమస్యలు, వైద్య సేవల లోపంపై స్థానిక ప్రజలు మరియు జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేడు కూకట్‌పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ కొల్లా శంకర్, జనసైనికులతో కలిసి బస్తీ దవాఖానను నేరుగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దవాఖానలోని సిబ్బందితో మాట్లాడి అక్కడ ఉన్న పరిస్థితులను ఆరా తీశారు. గత 4 నెలలుగా దవాఖానలో డాక్టర్ లేకపోవడం, అలాగే సబ్–నర్స్ కూడా అందుబాటులో లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. ఈ సందర్భంగా కొల్లా శంకర్ మాట్లాడుతూ: "ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించాల్సిన బస్తీ దవాఖానలో గత నాలుగు నెలలుగా వైద్యులు లేకపోవడం, అత్యవసర పరిస్థితిలో ప్రథమ చికిత్స చేసే స్థాయి సిబ్బంది కూడా లేకపోవడం విచారకరమని తెలియజేసారు. వైద్య వృత్తిపై అవగాహన లేని ఒక మహిళను దావఖానాలో సహాయ సిబ్బందిగా పెట్టుకోవడం బాధాకరమని తెలియజేసారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యంపై ఆగ్రహిస్తూ అధికారులు తక్షణమే స్పందించి కెపిహెచ్‌బి 4వ ఫేజ్ బస్తీ దవాఖానకు పూర్తి స్థాయి డాక్టర్‌ను మరియు సబ్–నర్స్‌ను నియమించి, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తేకపోతే జనసేన పార్టీ తరఫున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు ."ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనివాస్ గోవింద, పాదం సూర్య, నీరజ్ కుమార్, గోపికృష్ణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

బీజేపీ మెడికల్ సెల్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా డాక్టర్ కొమ్ము జనార్ధన్ నియామకం



మిర్యాలగూడ, నవంబర్ 1 (మీడియా టుడే):

నల్గొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సలహా మేరకు రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు, బిజెపి పార్టీ జనరల్ సెక్రటరీ గౌతమ్ రావు ఆదేశాలతో నకిరేకల్ నియోజక వర్గ పరిధిలో ఉన్న, కేతేపల్లి మండలం, ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన ప్రముఖ దంత వైద్యులు, మిర్యాలగూడ పట్టణం లో జయ డెంటల్ హాస్పిటల్ స్థాపించి గత 16 ఏళ్లకు పైగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కొమ్ము జనార్ధన్ ని బిజెపి స్టేట్ మెడికల్ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి తన నియమకానికి సహకరించిన పెద్దలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర బిజెపి స్టేట్ మెడికల్ సెల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గౌతమ్ రావు, మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తేవడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యం

మంచిరెడ్డి కిషన్ రెడ్డి



మంచాల,నవంబర్1(మీడియా టుడే):

రానున్న మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంచాల మండల అధ్యక్షుడు చీరాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6వ తేదీలోపు పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, ప్రతి గ్రాడ్యుయేట్‌ను కలిసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి భారీ మెజారిటీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కోరారు. సమావేశం సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా నాయకులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎరుపుల చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ బస్సు పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ మాకం ఇందిర, మాజీ ఎంపీటీసీ సుకన్య, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలి

యాచారం,నవంబర్1 (మీడియా టుడే):



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముడేడ్ల గోవర్ధన్ రెడ్డి కోరారు. ఆయన ఒక ప్రకటనలో ఈ మేరకు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన యువతీ యువకులతో పాటు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, సైతం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొనేందుకు తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఇతర అర్హులైన పట్టభద్రులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు.

రాంటెక్‌లో ఈ నెల 6న వర్షావాస్ ముగింపు కార్యక్రమం

- పూజ్య మహావీరో బంతే థేరో, -బంతే బోధి దమ్మో వారితో ప్రవచనాలు.అన్నదానం ఏర్పాటు

ముధోల్ నవంబర్ 01 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



: నిర్మల్ జిల్లా ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలోని విక్రమశీల బుద్ధ విహార్ ఆధ్వర్యంలో ఈ నెల 6న వర్షావాస కార్యక్రమం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మహారాష్ట్రకు చెందిన పూజ్య మహావీరో బంతే థేరో, బంతే బోధి దమ్మో ఆధ్వర్యంలో బౌద్ధ ధర్మ ప్రవచనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలతో పాటు భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి బౌద్ధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం భైంసా, ఎగ్గం, కొత్తల్‌గాం, బిజ్జూర్, చాత, హాల్దా, పాటి (బి), పాటి (కె), రాజురా, కుబీర్, చోండి తదితర గ్రామాల్లో విక్రమశీల బుద్ధ విహార్ కమిటీ సభ్యులు పర్యటించి గోడపత్రికలను పంపిణీ చేశారు. వర్షావాస ముగింపు కార్యక్రమంలో బౌద్ధులంతా పాల్గొని బుద్ధుని ధర్మ సందేశాలను వినాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఫయాజ్ ఏకగ్రీవ ఎన్నిక

కోదాడకు దక్కిన రాష్ట్రస్థాయి కీలక పదవి.- పలువురి అభినందనలు



కోదాడ, నవంబర్ 01 (మీడియా టుడే)–:

తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోదాడకు చెందిన షేక్ ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతను కోదాడకు చెందిన ఫయాజ్‌కు అప్పగించడంపై స్థానిక రేషన్ డీలర్లు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘంలో గతంలో పలు పదవులు నిర్వహించిన ఫయాజ్, డీలర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న ఇబ్బందులు, డీలర్ల హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలపై సంఘం తరఫున పలుమార్లు తన గళాన్ని వినిపించారు. డీలర్ల సమస్యలను రాష్ట్రస్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. సంఘంలో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ డీలర్లకు అండగా నిలిచారు. ఈ క్రమంలో ఆయన సేవలను గుర్తించిన సంఘం రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల రేషన్ డీలర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజా మోహినిద్దీన్‌లకు షేక్ ఫయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రంలోని రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఫయాజ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక కావడం పట్ల పలువురు రేషన్ డీలర్ల సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో డీలర్ల సంక్షేమానికి మరింత కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మల్టీ లెవల్ మార్కెటింగ్ (ఎంఎల్ఎం) పేరుతో జరుగుతున్న

ఆర్థిక మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట, నవంబర్ 01. మీడియా టుడే:

సూర్యాపేట జిల్లా ప్రజలు మల్టీ లెవల్ మార్కెటింగ్ చైన్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో, సరైన వివరాలు తెలుసుకోకుండా ఇలాంటి పథకాలలో పెట్టుబడులు పెట్టి కష్టార్జిత సంపాదనను కోల్పోవద్దని హెచ్చరించారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు ఎలక్ట్రిక్ బైక్‌లు, మాగ్నెటిక్ పరుపులు, మ్యాజిక్ వాటర్ బాటిళ్లు, మ్యాజిక్ రిస్ట్ బ్యాండ్లు, టూ వీలర్లు, ఫోర్ వీలర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తదితర వస్తువుల పేరుతో మల్టీ లెవల్ మార్కెటింగ్ విధానాన్ని ఉపయోగించుకుని ప్రజలను ఆకర్షిస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చిందని తెలిపారు. వస్తువుల అసలు మార్కెట్ విలువ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ, వాటిని కొనుగోలు చేస్తే సంస్థలో సభ్యత్వం కల్పిస్తామని, అనంతరం మరో ముగ్గురు కొత్త సభ్యులను చేర్పిస్తే భారీ మొత్తంలో కమిషన్లు వస్తాయని ప్రచారం చేస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. మరింత మందిని చేర్పించిన కొద్దీ ఆదాయం పెరుగుతుందని నమ్మబలుకుతున్నారని తెలిపారు. ప్రారంభంలో కొంతమందికి కమిషన్లు చెల్లించి నమ్మకం కలిగించి, మరింత ఎక్కువ మంది నుంచి డబ్బులు వసూలు చేసిన అనంతరం చెల్లింపులు నిలిపివేయడం, కార్యాలయాలు మూసివేసి నిర్వాహకులు అందుబాటులో లేకుండా పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. కొన్ని సంస్థలు ప్రారంభం కాకముందే తమ సంస్థ త్వరలో ప్రారంభమ వుతుందని, ముందుగా సభ్యత్వం లేదా డిపాజిట్ చెల్లిస్తే భవిష్యత్తులో భారీ కమిషన్లు వస్తాయని ప్రచారం చేస్తూ డబ్బులు సేకరిస్తున్నట్లు కూడా సమాచారం ఉందని తెలిపారు.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. కొత్త సభ్యులను చేర్పిస్తే భారీ కమిషన్లు వస్తాయని చెప్పే చైన్ మార్కెటింగ్ పథకాలను నమ్మవద్దు. 2. వస్తువుల అసలు మార్కెట్ విలువను తెలుసుకోకుండా అధిక ధరలకు కొనుగోలు చేయవద్దు. 3. సంస్థ రిజిస్ట్రేషన్, చట్టబద్ధమైన అనుమతులు, వ్యాపార విధానం, చెల్లింపుల నిబంధనలను పూర్తిగా పరిశీలించాలి. 4. అధిక లాభాల ఆశతో అప్పులు చేసి లేదా ఆస్తులు అమ్ముకొని పెట్టుబడులు పెట్టవద్దు. 5. సోషల్ మీడియా ప్రకటనలు, ప్రచార వీడియోలు, ఆకర్షణీయమైన హామీలను గుడ్డిగా నమ్మవద్దు. 6. ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను కూడా ఇలాంటి అనుమానాస్పద పథకాలలో చేర్పించవద్దు. మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో నిర్వహించే ప్రతి వ్యాపారం చట్టవిరుద్ధం కాదని, అయితే వాస్తవ ఉత్పత్తుల విక్రయాల కంటే కొత్త సభ్యులను చేర్పించడం, వారి నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రధాన ఆదాయ మార్గంగా ఉన్న పథకాల పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరమని ఎస్పీ స్పష్టం చేశారు.



మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేయాలి: ఇప్పటికే ఇలాంటి పథకాలలో డబ్బులు చెల్లించి మోసపోయిన వారు ఏమాత్రం భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సభ్యత్వ రసీదులు, బ్యాంకు లావాదేవీల వివరాలు, వాట్సాప్ సందేశాలు, ప్రచార వీడియోలు, ఇతర ఆధారాలను పోలీసులకు అందించాలని కోరారు. ఇలాంటి సంస్థల నిర్వాహకులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వారు కూడా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ తరహా కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో విచారణ చేపడుతోందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజల ఆర్థిక భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం. ప్రజల అప్రమత్తతే ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకాకుండా, మీతో పాటు ఇతరులు కూడా మోసపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

మేకల మల్లన్న యాదవ్ ఆశయాల సాధనకై పోరాడుదాం

గడిపె మల్లేశ్ సిపిఐ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 01

శ్రమను పూర్తిగా నమ్ముకొని తోపుడు బండ్లు కార్మికుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన అమరజీవి మేకల మల్లన్న యాదవ్ 13వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణం లోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మేకల మల్లన్న యాదవ్ చిత్ర పటానికి సిపిఐ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, కుటుంబ సభ్యులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ మల్లన్న భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)లో క్రియాశీలకంగా పని చేసాడని, హమాలీ కార్మికుల సమస్యల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసాడనిఆయన అన్నారు. తోపుడు బండ్ల సంఘం స్థలం, భవనం నిర్మాణం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి స్థలాన్ని, భవనాన్ని కార్మికుల కోసం నిర్మాణం కొసం కృషి చేసాడని, కమ్యూనిజం అజరామం అని,మల్లన్న ఆశయాల సాధనలో యువత ముందుకు రావాలని గడిపె మల్లేశ్ పిలుపు నిచ్చారు.జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ కామ్రేడ్ మేకల మల్లన్న చిన్న వయస్సులో ఉన్నపుడే తండ్రి మరణించాడని, కుటుంబ పోషణ తల్లిపైనే పడిందని,తన తల్లిఒడి,బడి అయిందని, తల్లి కొంగు, పలక అయిందని,తల్లి చిటికెన వేలు,పెన్ను అయిందని, తల్లి మాటలే అక్షరాలుగా మారాయని అన్నారు. చిన్నప్పటి నుండే కమ్యూనిస్ట్ పోరాటాలలో భాగమైందని, మాకు కమ్యూనిజం గొప్పదనం ను తెలియజెప్పుతూనే,ఉన్నత చదువులు చదివించిన మహనీయుడు అని మేకల వీరన్న యాదవ్ అన్నారు.అనంతరం మేకల మల్లన్న యాదవ్ స్మృతి గీతాన్నీ మేకల వీరన్న యాదవ్ రాయగా గడిపె మల్లేశ్ గానం చేసిన స్మృతి గీతాన్ని విడుదల చేసారు. ఈకార్యక్రమం లో భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్ధిపేట జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఫ్ జిల్లాఅధ్యక్షులు జనగారాజ్ కుమార్,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,ఎండి అబ్బర్,జేఏసీనాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,బిఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మన్నెపల్లి వెంకటేశ్వరరావు (కామ్రేడ్)మృతి తీరని లోటు

-తెలంగాణ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర - ఏలూరి శ్రీనివాసరావు

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ట్రెజరీ శాఖలో సుమారు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, విశిష్టమైన సేవలందించి, సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందిన ఆప్తులు మన్నెపల్లి వెంకటేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి ఏలూరి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి కార్యవర్గ సభ్యులు, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేంద్ర తాళ్లూరు శ్రీకాంత్ పెద్దినేని రాధాకృష్ణ శ్రీనివాసరావు ట్రెజరీ శాఖ నుండి వి సత్యనారాయణ దుర్గా ప్రసాద్ ఎన్ వి కృష్ణారావు ఎస్కే ఖాజామియా విఠల్ రెడ్డి ఎమ్ వెంకటేశ్వర్ ఉమామహేశ్వరరావు బానోత్ దస్రు ప్రసన్నకుమార్ శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు రామకృష్ణ రామ్మూర్తి కృష్ణకుమారి రాజా సాహెబ్ రవిచంద్ర ప్రవీణ్ సౌజన్య జ్యోతి తదితరులు మరియు ఖమ్మం జిల్లా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నుండి సుబ్బయ్య వై వెంకటేశ్వర్లు వేణు రమణ యాదవ్ కల్యాణ నాగేశ్వరావు రవికుమార్ పి.పుల్లయ్య రవికుమార్ జిల్లా నాయకులు, ట్రెజరీ శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొని మన్నెపల్లి వెంకటేశ్వరరావు భౌతికకాయానికినివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన చేసిన సేవలు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం చూపిన చొరవ ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నో సేవలందించి, ఉద్యోగుల ఉద్యమాల్లోనూ తనదైన ముద్ర వేసిన



ఒక మంచి సహచరుడిని, ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకుడిని కోల్పోవడం ఉద్యోగ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

విద్యాదాత పరాంకుశం రవీందర్ కుటుంబానికి మిలీనియం అసోసియేషన్ చేయూత

రూ.10వేల ఆర్థిక సహాయం - గురువు జ్ఞాపకార్థం కన్నీటి పరామర్శ..

రేకొండ గ్రామ సర్పంచ్, అసోసియేషన్ సభ్యుల సమక్షంలో నిధుల అందజేత



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , నవంబర్ 01

చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో గతంలో శారదా నికేతన్ ఉన్నత పాఠశాలనుస్థాపించి,సుదీర్ఘకాలం పాటు కరస్పాండెంట్‌గా సేవలందిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన విద్యాదాత, అందరిచే చిన్న సార్ అని ఆప్యాయంగా పిలవబడే పరాంకుశం రవీందర్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మరణం స్థానికంగా తీరని లోటును మిగిల్చింది. ఆయన అందించిన విద్యా సేవలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయునిపై ఉన్న అపారమైన అభిమానంతో ఆదివారం 'మిలీనియం అసోసియేషన్' సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవీందర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇస్తూ, అసోసియేషన్ తరఫున రూ. 10,000/-(పది వేల రూపాయలు)ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ పరామర్శ సహాయ కార్యక్రమాల్లో రేకొండ గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్,మిలీనియం అసోసియేషన్ అధ్యక్షులు పరుపాటి మహిపాల్ రెడ్డి,జనరల్ సెక్రటరీ గందె చిరంజీవి,కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ చిప్ప తిరుపతి,అసోసియేషన్ సభ్యులు బండారి రవికుమార్, నూకల వెంకటేశ్వర్లు,లక్ష్మి నరసింహ స్వామి
పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదును వేగవంతం చేయాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు





కూకట్‌పల్లి నియోజవర్గం, నవంబర్ 01 (మీడియా టుడే):

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మోతీనగర్ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పర్యటించారు. డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. పార్టీ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో 11వ మహా ప్రదక్షణ నిర్వహించిన భక్తులు



ఆలేరు ఆర్సీ,నవంబరు01/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ చండిక సహిత సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 11వ మహా ప్రదక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు గౌండ్ల మఠం సోమయ్య మాట్లాడుతూ ప్రతినెల అరుంధతి నక్షత్రమున మహా ప్రదక్షణ కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. గ్రామంలోని పాడి పంటలు సుభిక్షంగా ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని భగవంతుని కోరినట్లు మీడియాకు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ- వెంకటేష్, అరుణ, గోవర్ధన్ రెడ్డి, అంకిరెడ్డి శ్రీనివాస్, సాయిలు,బాలయ్య, గంగాధర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాఘవపురం వడ్ల కొనుగోలు ఇంచార్జ్ సాయికుమార్ ను తొలగించిన పిఎసిఎస్ డైరెక్టర్లు

బిఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్ వాళ్ళను పెట్టుకుంటామని డైరెక్టర్లు అన్న వైనం

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవపురం గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిగా మద్దెల సాయికుమార్ పనిచేస్తుండడంతో ఇటీవల ఎన్నికైన పిఎసిఎస్ డైరెక్టర్లు బండ వీర మల్లయ్య, చాడ రాజు ఆదివారం గ్రామానికి వెళ్లి మద్దెల సాయికుమార్ ను సెంటర్ ఇన్చార్జి నుండి తప్పుకోమని తెలియజేయడంతో నన్ను ఎందుకు తీసేయడం జరుగుతుందని సాయికుమార్ అడుగగా నువ్వు బిఆర్ఎస్ పార్టీ మేము కాంగ్రెస్ పార్టీ వాళ్ళను సెంటర్ ఇన్చార్జిగా పెట్టుకుంటామని తెలియజేయడం జరిగింది. నేను ఐదు సంవత్సరాలు రైతులకు ఎంతో సేవ చేసినా అందుకు నన్ను తిరిగి కొనుగోలు కేంద్రం ఇన్చార్జిగా కొనసాగించమని మద్దెల సాయికుమార్ పత్రిక ముఖంగా తెలియజేశారు.

ఎన్నికల కమీషనర్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమానికి డిల్లీకి కాంగ్రెస్ నాయకులు వెళ్లడం సిగ్గుచేటు

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



ఢిల్లీలోని ఎన్నికల కమిషనర్ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లడం సిగ్గుచేటు అంటూ ఆత్మకూరు(ఎం) మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆదివారం రోజు మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం)మండలంలోని బునాదిగాని కాల్వ ,6 గారంటీలను ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.స్థానిక విషయాలు పట్టించుకోకుండా ఓటు చోరీ పైన నిరసనకు వెళ్లడం సిగ్గుచేటు.దీనికి నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాంబాబు,బూత్ అధ్యక్షులు యాస వెంకట్ రెడ్డి,నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి,గడ్డం స్వామి,యువ మోర్చా మండల అధ్యక్షుడు భాషబోయిన లింగయ్య యాదవ్, నాయకులు నాతి సాయి శివ, పొన్నగాని సూర్య ప్రకాష్ ,బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో తెలంగాణ భవన్ నుండి రాంలీల మైదానంకు బయలు దేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సంరక్షణ లక్ష్యంగా అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న పోరాట కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుండి రాంలీలా మైదానానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేశ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరకాల అంజయ్య,బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గే నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జహంగీర్, ఆత్మకూర్ పట్టణ 13వ వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, పట్టణ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు దిగోజు రమేష్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వార్డు సభ్యులు కానుకుంట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా భారీ నిరసనకు చలో ఢిల్లీ

ఆలేరు ఆర్సీ,నవంబరు01 /మీడియా టుడే:



ఓట్ చోరీకి వ్యతిరేకంగా న్యూఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరుగు తున్న భారీ నిరసన కార్యక్రమానికి బయలుదేరిన ఆత్మకూరు (ఎం) మండల కాంగ్రెస్ నాయకులు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలు దేరడం జరిగింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు మరియు రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్క పౌరుడు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి , ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సర్వపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్ ,ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు బలరాం,తదితరులు బయలుదేరి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ మార్కండేయ మహర్షి శివాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి భారీ విరాళం

3 టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంట్ పంపిణీ

దాతృత్వాన్ని చాటుకున్న మదన్ రెడ్డికి మండల పద్మశాలి సంఘం కృతజ్ఞతలు



కౌడిపల్లి: నవంబర్ 1 (మీడియా టుడే).

కౌడిపల్లి గ్రామంలో మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మార్కండేయ మహర్షి శివాలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తనవంతు సహకారం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణ పనుల కోసం 3 టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంట్‌ను అందజేశారు. ఆయన అందించిన సహకారానికి మండల పద్మశాలి సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిసికే నర్సింలు, జిల్లా యువత అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ.. కౌడిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి శివాలయ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కోరగా, గతంలో స్థల సేకరణకు కూడా తనవంతు సహకారం అందించారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అడిగిన వెంటనే స్పందించి 3 టన్నుల స్టీల్, 200 బస్తాల సిమెంట్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. మదన్ రెడ్డి తన ఉదార స్వభావాన్ని, సేవా గుణాన్ని మరోసారి చాటుకున్నారని కొనియాడారు.కౌడిపల్లి గ్రామంలో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు పోచమ్మ దేవి, ఎల్లమ్మ దేవి ఆలయాల నిర్మాణానికి సహకరించారని తెలిపారు. అదేవిధంగా పెద్ద చెరువుపై శ్రీ కట్టమైసమ్మ దేవి, గంగమ్మ తల్లి ఆలయాలు, కౌడిపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో బట్టెమ్మ దేవి ఆలయం, పల్లెగడ్డలో శివాలయాన్ని సొంత ఖర్చులతో నిర్మిస్తున్నారని వివరించారు. పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి కూడా సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామంలో ఆలయాల నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. శ్రీ మార్కండేయ మహర్షి శివాలయ నిర్మాణానికి కూడా ఉదారంగా సహాయం చేయడం పట్ల పద్మశాలి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణానికి విశేషంగా సహకరిస్తున్న మదన్ రెడ్డికి పద్మశాలి సంఘం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పద్మ దుర్గయ్య, కోమటి సాలె శ్రీనివాస్, పద్మ సత్యనారాయణ, మంత్రి కృష్ణ, మంత్రి ఆంజనేయులు, సంభారపు తిరుమలేష్, పొన్న వెంకటేశం, ఆర్ఎంపీ రవి, ఆర్ఎంపీ శ్రీనివాస్, నరేందర్, పద్మ వీరేష్, పద్మ మహేందర్, పోల పురుషోత్తం, మంత్రి గంగారం, పోల లక్ష్మణ్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 నుండి 18 నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు సంఘం

(ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

15వ తేదీన నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ



ఆలేరు ఆర్సీ,నవంబరు01/మీడియా టుడే:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబరు 15 నుండి 18 వరకు నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. మహాసభల తొలిరోజైన నవంబర్ 15న నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కార్మికులు, పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో రైతు సంఘం ఆలిండియా మహాసభల జయప్రదం కోరుతూ నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా రైతు మార్కెట్ ను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొన్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు తమూ పండించిన పంటను మార్కెట్ కు తెచ్చి పదిహేను, ఇరువై రోజులు గడుస్తున్న ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతులకు మౌలిక వసతులతో పాటు ధాన్యం నిల్వ కోసం పట్టాలు కూడా ఇవ్వాలని సూచించారు. రైతుల హక్కుల కోసం నిరంతరం దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతున్న అఖిల భారత రైతు సంఘం నల్లగొండ జిల్లా కేంద్రంలో జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలను చేస్తున్నారని రైతులందరూ ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ నుండి కాపాడం కోసం పోరాడాలని అన్నారు. అప్పుల ఊబిలో ఉన్న రైతులకు ఏకకాలంలో పూర్తి రుణమాఫీ ప్రకటించి, నూతన రుణ సదుపాయం కల్పించాలి డిమాండ్ చేసినారు. వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని సకాలంలో ఎరువులు, విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణమే పంట బీమా, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల కోసం, వారి సమస్యలపై, కార్పొరేటీ విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక సమస్యల పైన చర్చించి ఉద్యమాలు రూపొందించడానికి నల్లగొండలో నిర్వహిస్తున్న మహాసభలు వేదిక కాబోతున్నాయని నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిఐటియు మండల నాయకులు మోటె ఎల్లయ్య, రైతులు బొబ్బల అంజిరెడ్డి, మోర జంగారెడ్డి, ఫైళ్ల రాజిరెడ్డి, పద్మ, కృష్ణవేణి, రాజమని,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (టికేఏంయూ)ఆత్మకూరు(ఎం)మండల 2వ మహాసభ

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జెఎఎస్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆత్మకూరు(ఎం) మండల రెండవ మహాసభ సమావేశం కామ్రేడ్ మజ్జిగ నరసయ్య అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజా సంఘం. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలని, పనిదినాలు పెంచాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలాన్నారు.భూమిలేని నీరు పేదలకు భూమి, ఇళ్లు లేని వారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని, కార్మిక కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే లక్ష్యంతో వ్యవసాయ కార్మిక సంఘం పనిచేస్తుందన్నారు. వ్యవసాయ కార్మికుల ఐక్యతే సంఘం బలం. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటమే చేయాలన్నారు.ఎల్ నినో ప్రభావంతో వ్యవసాయ కార్మికులు వలసలు పోకుండా నివారించాలని, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వంలో మన పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ ఎంపీలు. వ్యవసాయ కూలీలకు పని లేని దినములో పనులు కల్పించాలని యూపీఏ ప్రభుత్వంతో కొట్లాడి పని కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగింది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడిచి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరుమార్చి వివి-జీ రామ్ జీ అని పేరుపెట్టి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తూధన్నారు. ఉదయం సాయంత్రం ఫోటో క్యాప్చర్స్ తీసుకుని వ్యవసాయ కూలీలను ఇబ్బంది పెడుతుందన్నారు.ఈ కార్యక్రమములో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , యాసబుచ్చిరెడ్డి, మారుపాక అంజయ్య, కసర బోయిన సత్తయ్య, దుర్గపతి నరసయ్య, సోమన బోయిన నరసింహ, భాష బోయిన జన్నయ్య, జంగ బిక్షపతి, గండు పాపులు, సుల్తాన్ పురుషోత్తం,గోపన వేణి గోపాల్, సుధగాని నరసయ్య, బత్తిని లింగయ్య, గనగాని యాదగిరి,మజ్జిగ చిన్న నర్సింహ, నెమ్మని యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులారా! ముందు మోత్కూర్ గడ్డపై సమాధానం చెప్పండి?ఆ తర్వాత ఢిల్లీకి వెళ్లండి!

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:

అత్యున్నత రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది.మోత్కూర్ మండలంలోని 10 గ్రామాల్లో ఎక్కడ ఓటు చోరీ జరిగింది? ఎవరి ఓటు గల్లంతైంది? ఎంతమందికి అన్యాయం జరిగింది? ఒక్క ఆధారమైనా ప్రజల ముందు పెట్టగలరా? మరోవైపు స్థానిక సమస్యలను గాలికి వదిలేసి, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ఎమ్మెల్యే రాజకీయ ఆరోపణలు, ప్రచారాలకే ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసం? ముందుగా మోత్కూర్ ప్రాంత ప్రజల సమస్యలపై దృష్టి పెట్టండి. ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన బిఎల్ఓలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ అధికారుల విధులను రాజకీయ ఆరోపణలతో కించపరచడం సరికాదు. తప్పులు ఉంటే ఆధారాలతో ఫిర్యాదు చేయండి.విచారణ కోరండి. కాంగ్రెస్ నాయకులకు నా బహిరంగ సవాల్!ముందుగా మోత్కూర్ ప్రజల ముందు ఆధారాలతో సమాధానం చెప్పండి. సంబంధిత అధికారుల సమక్షంలో బహిరంగ చర్చకు రండి. ప్రజల ముందే నిజానిజాలు తేల్చుకుందాం.ఢిల్లీకి వెళ్లి ఉపన్యాసాలు ఇవ్వడం కాదు. ముందు మోత్కూర్ గడ్డపై సమాధానం చెప్పండి! ఆరోపణలు కాదు.ఆధారాలు చూపండి! రాజకీయాలు కాదు.ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి!అంటున్న మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గుదే మధుసుదన్ యాదవ్.

మహమ్మదాపూర్‌లో వేగంగా కొనసాగుతున్న ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులు

నిర్మాణ పనులను పరిశీలించిన మహమ్మదాపూర్ గౌడ సంఘం సభ్యులు

ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో గౌడ కులస్తుల ఇలవేల్పు ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆలయ నిర్మాణ పనులను ఆదివారం మహమ్మదాపూర్ గౌడ సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ తల్లి ఆలయం భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా, భవిష్యత్ తరాలకు సంప్రదాయాలు, సంస్కృతిని అందించే నిలయంగా నిలవాలనే ఉద్దేశంతో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు, గ్రామ ప్రజలు, గౌడ కులస్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దుద్దెడ తిరుపతి, గౌడ సంఘం అధ్యక్షుడు మామిడి తిరుపతి, పెద్ద కొండయ్య, దుద్దెడ చిన్న కొండయ్య, ఆకుల రాజయ్య, కొయ్యడ కొమురయ్య, కొయ్యడ రమేష్, దుద్దెడ రమేష్ దుద్దేడ చెంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు దుద్దేడ శ్రీనాథ్ తో పాటు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



భూముల రీ సర్వేలో నిర్లక్ష్యం

లైసెన్సుడ్ సర్వేయర్ లైసెన్స్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల మండల రిపోర్టం
: మీడియా టుడే , నవంబర్ 01

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన విధులు నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శించిన లైసెన్సుడ్ సర్వేయర్ బాలకృష్ణ లైసెన్స్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సస్పెన్షన్ చేశారు.భూముల రీ సర్వేలో భాగంగా మొదటి దశలో జిల్లాలోని 70 గ్రామాల్లో రీ సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లతో పాటు, ప్రభుత్వ ఆమోదం పొందిన లైసెన్సుడ్ సర్వేయర్లు భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొంటున్నారు.గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లి గ్రామంలో భూముల రీ సర్వే కొనసాగుతుండగా, సర్వే కోసం కేటాయించిన లైసెన్సుడ్ సర్వేయర్ ఎం.బాలకృష్ణ గత కొన్ని రోజుల నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొనకుండా, గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత లైసెన్సుడ్ సర్వేయర్ పై చర్యలు తీసుకున్నారు. లైసెన్సుడ్ సర్వేయర్ బాలకృష్ణ లైసెన్స్ ను సస్పెన్షన్ చేస్తూ ఆదివారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యమైన అధికారులు అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.



అనాధాశ్రమంలో దివంగత ఫీల్డ్ అసిస్టెంట్ సునీత జయంతి వేడుక

జయంతి వేడుక సందర్భంగా అనాధ పిల్లలకు అన్నదానం

రాయినిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ సునీత జ్ఞాపకార్థం పలుసేవా కార్యక్రమాలు

గరిడేపల్లి:నవంబర్ 01: మీడియా టుడే:



ఇటీవల మృతి చెందిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ధరావత్ సునీత జన్మదినాన్ని పురస్కరించుకుని జయంతి వేడుకలను కోదాడలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాథాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదాబీ రంజాన్, అప్పన్నపేట ఫీల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి సతీష్ బాబు ఆధ్వర్యంలో అనాథాశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. సునీత జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం పట్ల ఆశ్రమ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేసి, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్, రమాదేవి, వెంకట్‌రెడ్డి, బానోతు పున్నం, స్వామిదాసు, మేకపోతుల సరిత, ఎల్లమ్మ, అనిత, గోపినాథ్, శ్రీను, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

నిజామాబాదు నవంబర్1

(మీడియా టుడే ప్రతినిధి):



ఢిల్లీలోని తెలంగాణ భవన్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ప్రసంగించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా ర్యాలీకి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీకి తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్యకర్తలందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇండియా కూటమి మెగా ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు.మహేష్ కుమార్ గౌడ్ ఈసందర్భంగా మాట్లాడుతూఇండియా కూటమి మెగా ర్యాలీకి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు,కార్యకర్తలందరికీ చేతులెత్తి నమస్కారం,మెగా ర్యాలీని విజయవంతం చేయాలి,రాహుల్ గాంధీ పోరాటంలో భాగస్వాములు కావాలి,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలు అన్నారు. ఈ ర్యాలీ లో ఢిల్లీలోని రామ్ లీల మైదాన్ లో జరుగుతున్న ఓట్ బచావో దేశ్ బచావో సభలో వేదిక పైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు, ఎంపీ లు, ఎమ్మెల్యేలు, తెలంగాణ నాయకులు పాల్గొన్నారు.

మేకల మల్లన్న యాదవ్ ఆశయాల సాధనకై పోరాడుదాం

గడిపె మల్లేశ్ సిపిఐసిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం


శ్రమను పూర్తిగా నమ్ముకొని తోపుడు బండ్ల కార్మికుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన అమరజీవి మేకల మల్లన్న యాదవ్ 13వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణం లోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవనంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మేకల మల్లన్న యాదవ్ చిత్ర పటానికి సిపిఐ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్,జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, కుటుంబ సభ్యులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.గడిపె మల్లేశ్ మాట్లాడుతూ మల్లన్న భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)లో క్రియాశీలకంగా పని చేసాడని, హమాలీ కార్మికుల సమస్యల సాధన కోసం అలుపెరుగనిపోరాటం చేసాడనిఆయన అన్నారు. తోపుడు బండ్ల సంఘం స్థలం, భవనం నిర్మాణం కోసంసిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి స్థలాన్ని, భవనాన్ని కార్మికుల కోసం నిర్మాణం కొసం కృషి చేసాడని, కమ్యూనిజం అజరామం అని,మల్లన్న ఆశయాల సాధనలో యువత ముందుకు రావాలని గడిపె మల్లేశ్ పిలుపు నిచ్చారు.జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ కామ్రేడ్ మేకల మల్లన్న చిన్న వయస్సులో ఉన్నపుడే తండ్రి మరణించాడని, కుటుంబ పోషణ తల్లిపైనే పడిందని,తన తల్లిఒడి,బడి అయిందని, తల్లి కొంగు, పలక అయిందని,తల్లి చిటికెన వేలు,పెన్ను అయిందని, తల్లి మాటలే అక్షరాలుగా మారాయని అన్నారు. చిన్నప్పటి నుండే కమ్యూనిస్ట్ పోరాటాలలో భాగమైందని, మాకు కమ్యూనిజం గొప్పదనం ను తెలియజెప్పుతూనే,ఉన్నత చదువులు చదివించిన మహనీయుడు అని మేకల వీరన్న యాదవ్ అన్నారు.అనంతరం మేకల మల్లన్న యాదవ్ స్మృతి గీతాన్నీ మేకల వీరన్న యాదవ్ రాయగా గడిపె మల్లేశ్ గానం చేసిన స్మృతి గీతాన్ని విడుదల చేసారు. ఈకార్యక్రమం లో భారత జాతీయ మహిళా సమాఖ్య సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లాఅధ్యక్షులు జనగాంరాజ్ కుమార్,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,ఎండి అబ్బర్,జేఏసీనాయకులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, నాంపల్లి సమ్మయ్య,బిఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ర్యాలీ ఓటు దొంగలను ఎక్కడికీ పోనివ్వం, చట్టం ముందు నిలబెడతాం రాహుల్ గాంధీ

మోదీ ప్రభుత్వం ఓట్లచోరీకి పాల్పడిందంటూ

ఇండియా కూటమి ఢిల్లీలో ర్యాలీ నిర్వహించింది

మీడియా టుడే న్యూస్ సైదాపూం
ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 1



ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఇండియా కూటమి భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ "ఈ దేశంలో చాలా సంవత్సరాలుగా ఓట్ల దొంగతనం జరుగుతోంది. రాహుల్ గాంధీ ఒక పిలుపుతో దేశమే కదిలింది. ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం ఓటు హక్కును కాపాడుకోవడం కోసం లక్షలాది మంది ప్రజలు ఏక మై రామ్ లీలా మైదానాన్ని జనసముద్రంగా మార్చారు. ఈ ప్రజా వెల్లువ చూస్తుంటే గుండె గౌరం తో నిండిపోయింది. ఈ ప్రజా చైతన్యం బిజెపికి పాలకులకు గట్టి హెచ్చరిక! ప్రజల గొంతును అనుచలేరు ప్రజాస్వామ్యాన్ని ఓడించలేరు! రాహుల్ గాంధీ దారే దేశానికి ఆశా కిరణం భవిష్యత్తులో ప్రధానమంత్రి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటకలో 2024 లోక్‌సభ ఎన్నికలలో ఓట్ల దొంగతనం జరిగింది. ఈవీఎంల ద్వారా ఓట్ల దొంగతనం జరిగింది, ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించి, చాలా మంది పేర్లను చేర్చడం ద్వారా ఓట్లను దొంగిలించారు." అన్నారు.ఓటర్ల జాబితా నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత 13 కోట్లకు పైగా ఓటర్లను తొలగించారని రాహుల్ గాంధీ ఆరోపించారు.ఓటర్ల పేర్లను తొలగించడమే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ఓటమికి కారణమని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు.

ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

- ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి

6వ డివిజన్ ప్రజలకు మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు విజ్ఞప్తి



మీడియా టుడే. Tv **రమణ** ఖమ్మం:

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని ఖమ్మం కార్పొరేషన్ 6వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు అన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ... ఓటు అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదని, అది మన భవిష్యత్తును, మన సమాజ అభివృద్ధిని, మన పిల్లల భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన పాలకులని, అయితే ఓటు విలువను గుర్తించకుండా కొంతమంది తమ ఓటు హక్కును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో డబ్బు, ప్రలోభాలు, కులం, మతం, రాజకీయ ప్రయోజనాలకు ప్రభావితం కాకుండా ప్రజలు ఆలోచించి నిజాయితీగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.ప్రశ్నించే గొంతుకలకు, ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వానికి ప్రజలు తమ ఓటు ద్వారా బలాన్ని ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా పట్టభద్రులు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, విద్యావంతులైన ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి2023 సంవత్సరానికి ముందు డిగ్రీ పూర్తి చేసిన పట్టభద్రులు ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు.అర్హులైన పట్టభద్రులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, అవసరమైన జిరాక్స్ పత్రాలు, ఫోటోలతో ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.తమ వివరాలు, ధ్రువపత్రాలు, ఫోటోలను వాలంటీర్లకు లేదా తన వాట్సాప్ నంబర్‌కు పంపించినట్లయితే ఓటు నమోదు ప్రక్రియలో సహకరిస్తామని, నమోదు పూర్తయిన అనంతరం రసీదు (=వషవఅజఙ్) నంబర్‌ను వాట్సాప్ ద్వారా పంపిస్తామని వెల్లడించారు. కార్యాలయానికి రావడానికి ఇబ్బందులు ఉన్నవారు తమ చిరునామా తెలియజేస్తే తామే స్వయంగా వారి వద్దకు వచ్చి ఓటు నమోదు ప్రక్రియకు సహకరించి అక్నాలెడ్జ్‌మెంట్ అందజేస్తామని తెలిపారు.చివరిగా ఆయన మాట్లాడుతూ...ఓటు వేయడం మన బాధ్యత, మంచి నాయకుడిని ఎన్నుకోవడం మన విచక్షణ, చెడు పాలనను ప్రశ్నించడం మన హక్కు. ఓటు విలువ తెలుసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఇతర అర్హులైన పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

గౌడ జాతి బంధువుల అభ్యున్నతికే నా కృషి

సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్

- కాచవారిగూడెంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ అమ్మవార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు



గరిడేపల్లి: నవంబర్ 01
మీడియా టుడే:

కులవృత్తి మనందరికీ జీవనాధారమైతే, మన కులదైవం ఆధ్యాత్మిక బలాన్ని ప్రసాదిస్తుందని, బహుజన రక్షకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు మనకు నిరంతరం పోరాట స్ఫూర్తినిస్తాయని సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం రోజున కాచవారిగూడెంలో వేంచేసియున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ తల్లి దేవాలయంలో ఆయన స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామాంజి గౌడ్ మాట్లాడుతూ... గౌడ సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఆరాధించే ఇష్టదైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి అని, అమ్మవారితో కలిసి స్వామివారి కల్యాణోత్సవాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. గౌడ జాతి ఆత్మగౌరవాన్ని, ఐక్యతను చాటిచెప్పేలా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.

వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్:

తెలంగాణ గడ్డపై 17వ శతాబ్దంలో జన్మించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని రామాంజి గౌడ్ కొనియాడారు. 1650 ఆగస్టు 18న జన్మించిన పాపన్న గౌడ్, చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా తల్లి సర్వమ్మ పెంపకంలో వీరుడిగా ఎదిగారని తెలిపారు. సామాన్య గౌడ్ కుటుంబంలో జన్మించి కులవృత్తిని కొనసాగిస్తూనే, ఆనాటి జమీందార్లు, జాగీర్దార్ల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ సమసమాజ స్థాపనకు కృషి చేశారన్నారు. వివిధ వృత్తుల వారిని ఏకం చేసి, మొఘల్ పాలకులను గజగజలాడించి కిలాషాపూర్ వేదికగా సామ్రాజ్యాన్ని నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పాపన్న గౌడ్ పోరాట పటిమ గౌడ జాతికే కాకుండా ఇక్కడి ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. గౌడ జాతి వర్ధిల్లాలని, సమాజంలో కులబంధువులందరూ ఆర్థికంగా, రాజకీయంగా ముందంజలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.?ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జెనిగల శ్రీనివాస్, లకారం మాజీ సర్పంచ్ గురుపాదం, హుజూర్‌నగర్ మాజీ గౌడ సంఘ అధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పెద్ద గౌడు గుడిపాటి నరేందర్, నల్లగొండ వాస్తవ్యులు అయితగాని శ్రీనివాస్, అయితగాని సత్యనారాయణ, అయితగాని శ్రీనాథ్, వీరాంజి తదితర ముఖ్య నాయకులు, గౌడ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమాజ మార్పు కోసం పోరాడిన అమరవీరులకు విప్లవ జోహార్లు

నిజామాబాదు నవంబర్ 01(మీడియా టుడే ప్రతినిధి):



అమరవీరుల సంస్మరణ సభను సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటం ద్వారానే సమాజంలో మార్పులు -అభివృద్ధి జరిగిందని, నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తే జైల్లో వేయడం ,బూటకపు ఎన్కౌంటర్లు చేయడం అలాంటి స్థితి నుండి నేడు తప్పులను ప్రశ్నిస్తే అర్బన్ నక్సల్స్ అని ప్రశ్నించే వారిపై ఉపచట్టాలు పెట్టి జైల్లో నిర్బంధిస్తున్నారునీ, వీటన్నిటికీ కారణం సమాజంలో ఉన్న అసమానతలు తొలగించాలి ,బ్యాంకులను జాతీయం చేసినట్లు ఆస్తి అనేది అందరికీ ఒకేలాగా ఉండాలి శ్రమకు తగ్గ ఫలితం ఉండాలని అడిగినందుకు పాలకులు నాడు,నేడు ఏదో పేరుతో కేసులు పెట్టి జైల్లో వేయటం పరిపాటిగా మారిందనీ, ఎంతోమంది కమ్యూనిస్టు నాయకులు భూమి, భుక్తి, విముక్తి పోరాటాలు చేసి వేల ఎకరాల భూములు ప్రజలకు పంచిపెట్టారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇప్పించిన ఘనత కమ్యూనిస్టుల పోరాటం వలనే అని,విద్య లేని వారికి విద్య కావాలని పోరాడి ఈరోజు సౌకర్యవంతంగా ప్రభుత్వ హాస్టల్స్ తయారు కావడానికి విద్యార్థి ఉద్యమ పోరాటాలే అని గుర్తు చేశారు.ఆటవిక కాలం నుండి నేటి వరకు అనేక మార్పులు వచ్చాయి అంటే కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన పోరాటాల వలనే అని అన్నారు. దోపిడి ,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి నేల కోరిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ ,చంద్ర పుల్లరెడ్డి ,పోట్ల రామ నర్సయ్య ,నిజామాబాద్ జిల్లాకు చెందిన జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి ఎంతోమంది ఉద్యమంలో పోరాడి అమరులయ్యారు, ఏదైనా కమ్యూనిస్టుల పోరాటాలు త్యాగాల వలన సమాజంలో మార్పులు వచ్చాయని అభివృద్ధి జరిగిందని అన్నారు, జిల్లాలో సింగూరు జలాల కోసం, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా అంటరానితరం కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి వాడిని బద్దలు కొట్టింది కమ్యూనిస్టు పార్టీనే, జిల్లాలో తెలంగాణ యూనివర్సిటీ సాధనలో మెడికల్ కాలేజ్ సాధనలో ,బాసర త్రిబుల్ ఐటీ సాధనలో పోరాటాల్లో కమ్యూనిస్టులు ఉండడం వలనే సాధ్యమైందని అన్నారు. ఈ జిల్లాలో మెడికల్ విద్యార్థుల ప్రయోగాలకు డెడ్ బాడీల కొరత ఉంటే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 20 మంది శరీర అవయవాల అందజేత ,లయన్స్ కంటి వారికి కండ్ల ను దానం ఇచ్చిన ఘనత ఈ జిల్లా కమ్యూనిస్టు పార్టీదే అని గుర్తు చేశారు, అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నిజామాబాద్ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, మాక్లూర్ మండల కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, మోపాల్ మండల కార్యదర్శి బండమీద నర్సయ్య, ఏ ఐ కే ఎమ్ ఎస్జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్య, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అరుణరేఖ, ఆకుల అరుణ,సరిత, శివకుమార్, జీ రమేష్, జన్నారపు రాజేశ్వర్, లక్ష్మి, సంజన, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక హోమం

అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే నవంబర్ 1:

జిల్లాలోనికాటారం మండలం ధన్వాడ గ్రామంలో దత్తాత్రేయస్వామిఆలయంలో గణపతి సచ్చిదానంద స్వామివారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక హోమం ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మేడిచెట్టుకు విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాశస్త్యందత్తాత్రేయ స్వామివారు త్రిమూర్తుల స్వరూపుడు. సమస్త గురు పరంపరకు ఆదిగురువు స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలిమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య ఆశీస్సులతో ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఆదివారం ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పరమపూజ్య గణపతి సచ్చిదానంద స్వామివారు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక హోమం నిర్వహించి భక్తులకు అనుగ్రహం అందించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గణపతి సచ్చిదానంద స్వామివారి పవిత్ర సాన్నిధ్యంలో దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమన్నారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో గ్రామ ప్రజలతో పాటు జిల్లా, రాష్ట్రప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.గత రెండేళ్లుగా తన తల్లి జయశ్రీ,సతీమణి, కుటుంబసభ్యులుస్వామివారిని ఈప్రాంతానికి ఆహ్వానించి, ఇక్కడి ప్రజలకువారిఆశీస్సులు అందించాలనికోరుకుంటున్నారని తెలిపారు.వారి ఆకాంక్ష మేరకు స్వామివారుధన్వాడకు విచ్చేసి ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించి భక్తులను అనుగ్రహించడం తమకుటుంబానికి, ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.

మేడిచెట్టుకు విశిష్ట ఆధ్యాత్మిక ప్రాశస్త్యం"

ఈ సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామివారు మేడిచెట్టు విశిష్టతను వివరిస్తూ హిందూ సంప్రదాయంలో మేడిచెట్టుకు ఎంతో పవిత్రమైన స్థానం ఉందన్నారు.పురాణ గాథల ప్రకారంనరసింహస్వామివారిఉగ్రరూపాన్నిశాంతింపజేయడంలో మేడిచెట్టుకు ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు. మేడిచెట్టును దర్శించుకోవడం, భక్తిశ్రద్ధలతో ప్రదక్షిణలు చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతత,ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. మేడిచెట్టులోని ఔషధ గుణాలు ప్రకృతి ప్రసాదించిన వరమని, చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు.

దత్తాత్రేయ స్వామివారు ఆదిగురువు"


శ్రీ దత్తాత్రేయ స్వామివారు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల త్రిమూర్తుల అంశలతో అవతరించినదైవస్వరూపులని, సమస్త గురు పరంపరకు ఆదిగురువుగాపూజలందుకుంటున్నారని స్వామివారు వివరించారు.గురుతత్వం, జ్ఞానం,ఆధ్యాత్మిక సాధనకు దత్తాత్రేయ స్వామివారు ప్రతీకగా నిలుస్తారని తెలిపారు. భక్తులు గురుభక్తి, దైవచింతన, సేవాభావంతో సన్మార్గంలో పయనించాలనిపిలుపునిచ్చారు.శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య కృపాకటాక్షాలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సతీమణి,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తదితరులు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ దుస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి

ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

మీడియా టుడే టీవీ రమణ మహబూబాబాద్ జిల్లా,

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లో కనీసం మరుగుదొడ్ల సౌకర్యం లేదు. రాత్రివేళల్లో లైట్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో పాటు బస్టాండ్ గోడలకు కనీసం సున్నం కూడా వేయని పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే, ఎంపీ పర్యటనలు జరుగుతున్నా, స్థానిక నాయకులు హడావుడి చేస్తున్నా ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి సారించకపోవడం విచారకరం.బస్టాండ్ అంటే కేవలం బస్సులు ఆగే ప్రదేశం మాత్రమే కాదు.. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఉపయోగించే ప్రజా సౌకర్య కేంద్రం. అలాంటి చోట కనీస వసతులు లేకపోవడం బాధాకరం.సంబంధిత ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లో మరుగుదొడ్లు నిర్మించాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజలు కోరుతున్నారు....



లారీకి ఢీకొని యువకుడు మృతి

మీడియా టుడే వలిగొండ నవంబర్ : 01



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తొర్రూర్ వలిగొండ రహదారిపై శనివారం రాత్రి సమయంలో దొపటి వీరస్వామి వయసు 36 సంవత్సరాలు వృత్తి యూనియన్ బ్యాంకు లో ఏరియా మేనేజర్ పనిచేస్తున్నాడు. గ్రామం మొండ్రాయి మండలం కొడకండ్ల జనగామ జిల్లాకు చెందిన వ్యక్తి తన స్వగ్రామమైన మొండ్రాయి నుండి హైదరాబాదుకు హోండా యూనికాన్ మోటార్ సైకిల్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో సుమారు 10:30 గంటల సమయంలో తొర్రూర్ వలిగొండ రహదారిపై అంబోజు సత్య రాములు వ్యవసాయ పొలం సమీపంలోకి రాగానే తన హోండా యూనికాన్ మోటార్ సైకిల్ అతివేగంగా మరియు అజాగ్రత్తగా మోటార్ నడుపుతూ తన ముందు వెళుతున్న లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టాడు ఈ ప్రమాదంలో అతని నుదుటి భాగంలో తీవ్రమైన గాయమై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతిని సోదరుడు దొపటి ఉప్పలయ్య వలిగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై ఏ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ రిటైర్డ్ కార్యదర్శి రెంటాల హుస్సేన్ అకాల మరణం

రావుల శ్రీనివాస్ నవంబర్ 01

ఖమ్మం మీడియా టుడే:



ఖమ్మం శ్రీనివాస నగర్ నందు రిటైర్డ్ మార్కెట్ కార్యదర్శి హుస్సేన్ గారు అభ్యుదయ వాదిగా, సౌమ్యుడుగా, నిజాయితీపరుడుగా, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పనిచేశారు. హుస్సేన్ గారి భౌతిక కాయానికి తన మిత్రులు మరియు మార్కెట్ వ్యాపారస్తులు ఉద్యోగులు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గుంతెటి వీరభద్రం, జి ఎల్లయ్య, చిలకబత్తిని కనకయ్య, చింతమల్ల నాగేశ్వరరావు, పెరుమాలపల్లి శ్రీనివాసులు, గూడ సాయి బాబా, లెనిన్ వెంకట్రావు, ప్రకాష్ బాబు తదితరులు సందర్శించారు.

ఉపాధ్యాయుల ఆకస్మిక మరణానికి కారణం పని ఒత్తిడి

-టీఎస్ యుటిఎఫ్ గురుకులాల వింగ్ రాష్ట్ర నాయకులు వి దామోదర్

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి



కారేపల్లి లోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో ఫిజిక్స్ అధ్యాపకురాలుగా పనిచేస్తున్న దార సావిత్రి అధిక పని ఒత్తిడి కారణంగా మానసిక క్షోభ కు గురై ఇటీవల అకాల మరణం చెందారు. సావిత్రి సంస్మరణ సభలో వక్తలు ప్రసంగిస్తూ "గురుకులాల్లో అనేకమంది ఉపాధ్యాయుల ఆకస్మిక మరణానికి కారణం అవుతున్న పని ఒత్తిడిని తగ్గించే విధంగా పాలన సంస్కరణలు తీసుకురావాలని పలువురు పిలుపునిచ్చారు. నేడు జరిగిన సంతాప సభలో టీఎస్ యూటి ఎఫ్ గురుకులాల వింగ్ రాష్ట్ర నాయకులు దామోదర్,మహేష్,జితేష్,క్రాంతి కుమార్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు రామదాసు జిల్లా నాయకులు ఉద్దండు షరీఫ్ సుధాకర్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల జాయింట్ సెక్రెటరీ శారద మైనారిటీ గురుకులాల ఆర్.ఎల్.సి కె.వి రామయ్య ప్రిన్సిపల్ అరుణ కుమారి తదితర అధ్యాపకులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్

ప్రతినిధి వైష్ణవ్ నవంబర్ 1



హిమాయత్‌నగర్‌లోని డాక్టర్ సీ.ఎల్. మోడీ చారిటబుల్ హోమియోపతిక్ డిస్పెన్సరీ ఁ స్పెషాలిటీ క్లినిక్స్ వేదికగా హోమియోపతిక్‌మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్ మ్యాట్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శ్రీమతి మహాలక్ష్మి రామన్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు.ముందుగా హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా సమాజానికి విశేష వైద్య సేవలు అందిస్తూ, ప్రస్తుతం శాశ్వత ప్రాతిపదికన ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన హెచ్ మ్యాట్ ప్రతినిధులను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె. గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. దుర్గాప్రసాద్ రావుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య సేవల సమాచారాన్ని హిమాయత్‌నగర్ డివిజన్ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి తనవంతు సహకారం అందిస్తానని, స్థానికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె. గోపాలకృష్ణ మాట్లాడుతూ... ఈ ఉచిత హోమియోపతి వైద్య శిబిరం ఇకపై ప్రతినెలా చివరి శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. నిపుణులైన వైద్యులచే ఉచిత కన్సల్టేషన్‌తో పాటు, రోగులకు ఒక వారానికి సరిపడా మందులను ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు.ప్రారంభ శిబిరంలో సీనియర్ హోమియో వైద్యులు డాక్టర్ ఎన్.ఎస్. రఘురాం, డాక్టర్ భావనా గురునాని రోగులకు ఉచితంగా వైద్య సేవలందించారు. రానున్న రోజుల్లో ప్రతినెలా ఇద్దరు సీనియర్ హోమియో వైద్యులు రొటేషన్ పద్ధతిలో సేవలు అందిస్తారని ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. దుర్గాప్రసాద్ రావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌మ్యాట్ గవర్నింగ్ కౌన్సిల్ సీనియర్ సభ్యురాలు డాక్టర్ కె. కల్పన, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎ. మాణిక్ ప్రభు, ఓపీడీ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీనిధి, హౌస్ ఫిజీషియన్ డాక్టర్ షేక్ షాహేదా, డిస్పెన్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సొంత మండలాన్నే కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం


ఎకరాకు రూ.20 వేల పరిహారం అందించాలి

- పీయూ విద్యార్థి నాయకుడు పవన్ కుమార్



చిన్నంబావి, మీడియా టుడే: నవంబర్ 1

చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయంఅందించాలని పాలమూరు యూనివర్సిటీ బీఆర్ఎస్ సీనియర్ విద్యార్థి నాయకుడు పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా మంత్రి విదేశీ పర్యటనల్లో ఉండటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తక్షణమే కరువు మండలంగా ప్రకటించి,నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు."ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు" అని పవన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.



భజన పోటీల్లో పెంచికలపాడు బృందం హవా!

జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం.. రూ.15 వేల నగదు బహుమతి కైవసం

వికాస తరంగిణి ఆధ్వర్యంలో 15 బృందాల పోటాపోటీ ప్రదర్శన

70 ఏళ్లు పైబడిన నలుగురు వృద్ధ దంపతులకు ఘన సన్మానం



చిన్నంబావి మీడియా టుడే : నవంబర్ 1

భక్తి గీతాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లిన జిల్లా స్థాయి భజన పోటీల్లోపెంచికలపాడు బృందం సత్తా చాటింది. త్రిదండి చిన్నజీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని వికాస తరంగిణి ఆధ్వర్యంలో వనపర్తిలోని దాశలక్ష్మి ఫంక్షన్ హాల్‌లోనిర్వహించిన భజన పోటీల్లో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా 15 భజన బృందాలు పాల్గొని తమ ప్రతిభను చాటగా, మధ్యాహ్నం ప్రారంభమైన పోటీలు రాత్రి 10.30 గంటల వరకు ఉత్సాహంగా కొనసాగాయి.

పెంచికలపాడుకు రూ.15 వేలు.. రాయనిపల్లికి రూ.10 వేలు

భక్తి గీతాల ఆలాపనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న పెంచికలపాడు బృందం ప్రథమ స్థానంలో నిలిచి రూ.15 వేల నగదు బహుమతిని అందుకుంది. రాయనిపల్లి బృందం ద్వితీయ స్థానంలో నిలిచి రూ.10 వేలు, మందాపురం బృందం తృతీయ స్థానాన్ని సాధించి రూ.5 వేల నగదు బహుమతిని దక్కించుకున్నాయి. ఇతర బృందాలకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశం సాపత్రాలు అందజేసి అభినందించారు.

వృద్ధ దంపతులకు ఘన సన్మానం

కార్యక్రమంలో భాగంగా వెంకటేశ్వరస్వామి ఆలయంలో 70 ఏళ్లు పైబడిన నలుగురు వృద్ధ దంపతులను చిన్నజీయర్ స్వామివారి శిష్యులైన శ్రీశ్రీశ్రీ వీరభద్రస్వామి ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. వయోవృద్ధులను గౌరవించడం, వారి అనుభవాలను భావితరాలకు అందించడం భారతీయ సంప్రదాయంలో అంతర్భాగమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

భక్తి సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యం

భజనసంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం, యువతలో భక్తిభావాన్ని పెంపొందించడం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని విస్తరించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి పోటీలను నిర్వహించినట్లు వికాస తరంగిణి ప్రతినిధులు తెలిపారు. భక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రతినిధులు శ్రీనివాస్, గంగాధర్, బద్రీనాథ్,వెంకటరాముడు, నాగేష్, మాధవరెడ్డి, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల సాధనే టీజేఎఫ్ లక్ష్యం

-సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం- జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తి అల్లం నారాయణ.

-జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరు -టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,: చిర్రా రవి




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీజేఎఫ్) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. సమిష్టి కృషి, ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో నినాదం పత్రిక ఆక్రిడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నాయకత్వం ఎల్లప్పుడూ ముందుండి పోరాడాలని సూచించారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని, అల్లం నారాయణ నాయకత్వంలో కొద్దిమందితో ప్రారంభమైన సంఘం నేడు రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీజేఎఫ్‌కు ఒక్కరి ప్రాతినిధ్యం మాత్రమే ఉన్నప్పటికీ, చిన్నా పెద్దా పత్రికలనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డు మంజూరు చేయాలనే లక్ష్యంతో పోరాడామని తెలిపారు. అధికారులతో దశలవారీగా చర్చలు జరుపుతూ సమన్వయంతో వ్యవహరించడం ద్వారా జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమైన జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలిచినప్పుడే పాత్రికేయ వృత్తికి నిజమైన గౌరవం లభిస్తుందని అన్నారు. పరిశోధనాత్మక వార్తలతో ప్రజా సమస్యలను, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకు రావడంలో ఆదినారాయణ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో టీజేఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నినాదం పత్రిక జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ టౌన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు,నినాదం బ్యూరో ఇన్‌చార్జి బిక్కి గోపి, స్టాఫర్ నరసింహారావు, సంగమేశ్వర ప్రసాద్, సత్తుపల్లి ఆర్ సి ఇంచార్జీ ధూపాటి నరేష్ రాజు, మాదవి వెంకయ్య, పాషా, కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మహేష్ ,శ్రీనివాస్,శంకర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు కన్నీటి వీడ్కోలు

ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు

ఆఖరి మజిలీలో పాడె మోసేందుకు పోటీపడిన శిష్యులు.. అంతిమయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామం బొక్కల భాస్కర్ రెడ్డి గురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు.. ఎంతోమంది జీవితాలకు బాటలు వేసే మార్గదర్శి. అలాంటి గురువు బొక్కల భాస్కర్ రెడ్డి అకాల మరణం హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంతో పాటు ఆయన వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న వందలాది మంది విద్యార్థులను తీవ్ర విషాదంలో ముంచింది. ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా ఎన్నో ఏళ్లపాటు విద్యారంగంలో సేవలందించిన ఆయన పలు పాఠశాలల్లో ప్రిన్సిపల్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. తన వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడటం ఆయన బోధనా ప్రస్థానానికి నిదర్శనం. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా క్రమశిక్షణ, మంచి నడవడిక, జీవితంలో ఉన్నతంగా ఎదగాలనే స్ఫూర్తిని అందించారు. నిస్వార్థ సేవ, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. శనివారం అనారోగ్య కారణాలతో ఆయన తుదిశ్వాస విడిచారనే వార్త తెలుసుకున్న పూర్వ విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తమకు అక్షరజ్ఞానం అందించి జీవితంలో ఎదిగేందుకు పునాది వేసిన గురువును కడసారి చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆయన ఆఖరి మజిలీలో పాడె మోసేందుకు పూర్వ విద్యార్థులు పోటీపడటం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. పూర్వ విద్యార్థులతో పాటు గ్రామస్తులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఒకప్పుడు తన చేతుల్లో అక్షరాలు దిద్దిన విద్యార్థులే.. నేడు తమ గురువు పాడె మోసిన దృశ్యం ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసింది. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన గురువు భౌతికంగా దూరమైనా, ఆయన నేర్పిన విద్య, అందించిన విలువలు, చూపిన మార్గం మాత్రం ఎప్పటికీ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

మీడియా టుడే కథనానికి స్పందించిన ఎస్ఈ వెంకన్న

250 మంది విద్యార్థులకు తప్పిన ప్రాణాపాయం!

- నాచారం ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మరో ప్రాంతానికి తరలింపు

- విద్యార్థుల ప్రాణాలకు ముప్పుపై మీడియా టుడే ప్రత్యేక కథనం

- కథనంపై స్పందించి తక్షణ చర్యలు చేపట్టిన విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకన్న

- సమస్య పరిష్కారంతో ఊపిరి పీల్చుకున్న పాఠశాల వర్గాలు, తల్లిదండ్రులు





మీడియా టుడే (మేడ్చల్ బ్యూరో సురేష్ ఇడపాక), ఉప్పల్, నవంబర్ 01:

నాచారం ప్రభుత్వ పాఠశాల వద్ద సుమారు 250 మంది విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం లభించింది. పాఠశాల ప్రధాన గేటు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి భారీ శబ్దాలు, మెరుపులు, మంటలు వస్తుండటంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. ఈ ప్రమాదకర పరిస్థితిని గుర్తించిన మీడియా టుడే ప్రత్యేక కథనం ద్వారా విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.

కథనంపై స్పందించిన ఎస్ఈ వెంకన్న

మీడియా టుడేలో ప్రచురితమైన కథనంపై విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) వెంకన్న స్పందించారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రధాన గేటు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడి నుంచి తొలగించి మరో ప్రాంతానికి తరలించారు. దీంతో విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాద ముప్పు తప్పింది.

ప్రజా సమస్యపై మీడియా కథనం.. అధికారుల స్పందన

సుమారు 250 మంది విద్యార్థులు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రమాదం జరగకముందే సమస్యను వెలుగులోకి తీసుకురావడం ద్వారా మీడియా టుడే తన సామాజిక బాధ్యతను నిర్వర్తించింది. కథనంపై స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎస్ఈ వెంకన్నకు పాఠశాల వర్గాలు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

మీడియా టుడే పత్రికకు, ఎస్ఈ వెంకన్నకు అభినందనలు



పాఠశాల వద్ద ప్రమాదకర పరిస్థితిని ముందుగానే వెలుగులోకి తీసుకొచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన మీడియా టుడే పత్రికను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. అదే విధంగా కథనంపై స్పందించి తక్షణ చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో ప్రాంతానికి తరలించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకన్నకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్రతో పాటు, వాటిపై అధికారులు సకాలంలో స్పందించడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

ఐపిఎస్ అధికారిని కలిసిన ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



సీనియర్ ఐఏఎస్ అధికారి, పార్లమెంటరీ సెక్రటరీ పి. సరహరి ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాల సమగ్ర అభివృద్ధి, గ్రామపంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధికి ఎలా కృషి చేయాలి? అనే విషయాలపై వారి విలువైన సూచనలు, సలహాలు తెలుసుకోవడం జరిగింది. గ్రామాభివృద్ధికి అనుభవజ్ఞులైన అధికారుల మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగకరం. గ్రామాభివృద్ధే లక్ష్యం ప్రజాసేవే మార్గం!అంటున్న ఉప సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు (ఎం)గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి

ఆలేరు ఆర్సీ, నవంబరు01/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు , గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు సామ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు . ఓటు అత్యంత కీలకమైన ఆయుధమని అన్నారు . ఆరు గ్యారెంటీల హామీల అమలులో పూర్తిగా విఫలమైన ప్రభుత్వానికి పట్టభద్రులు మీ యొక్క ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు . పట్టభద్రుల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు .

మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన యూత్ కాంగ్రెస్ నాయకులు"



భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే నవంబర్ 1

:జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు,ఒడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామి నాయక్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర పార్టీ కార్యాలయం ప్రారభించి, ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం వేదిక కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు దేవునూరి నరేష్ ఆధ్వర్యంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దేవునూరి తిరుపతి,కుమారస్వామి, వెంగళ పవన్, దేవేందర్, వంశీ, చెక్క అభినయ్, చెక్క రాము, గుడిమల్ల గంగాధర్, దండు రాకేష్, దేవునూరి హరీష్, నీరటి రాకేష్, వనం సాగర్, చెక్క రాంచరణ్, సాంబరాజ్ యాదవ్, చాట్ల అజయ్, ఏ హరీష్,పుట్ట వెంకటేష్, దేవునూరి ప్రశాంత్, ములకలపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ అధ్యక్షుడు అజయ్ కుమార్,బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంపత్,సంతు, రమేష్, రాజు కుమార్, రాహుల్ తదితరులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

రాయికల్-మీడియా టుడే-నవంబర్ 1:

రాయికల్ మండలం కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న బెజ్జంకి హరికృష్ణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా ఆదివారం పీఆర్టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో విద్య ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎఫ్ఎల్ఎన్ విభాగంలో సేవలు అందించిన హరికృష్ణకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, మండల అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యక్షులు సిలివేరి రమేష్, కార్యదర్శి ఏలేటి ప్రతాప్, ఉసకోల రాము తదితరులు పాల్గొన్నారు.



భగవంతుడు సర్వాంతర్యామి.....

నిస్వార్థంగా కోరుకున్న కోరికలు తీరుస్తాడు"

భక్తి మార్గంలో నడిస్తేధర్మమే మనల్ని రక్షిస్తుంది" -ధన్వాడ,మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామిజీ దివ్య ప్రవచనం"

స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయి" -మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం"

రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది" -రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే నవంబర్ 1

స్వామివారి రాకతో పులకించిన మంథని గడ్డభగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలుకోటానుకోట్ల పేర్లు.ఏ విధంగా స్మరించినా భక్తులకు కనిపించి,వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు.అయితే ఆ కోరికలు నిస్వార్థమైనవిగా, సహేతుకమైనవిగాఉండాలనిప్రవచించారు.ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు. భగవంతుడిని నిస్వార్థంగా స్మరిస్తూ, ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని,మానవసేవేమాధవసేవగాభావించి అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ధన్వాడకు స్వామివారి రాకభక్తుల ఆనందంఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాద గ్రామానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీవిచ్చేశారు .హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న స్వామీజీకి మంత్రి శ్రీధర్‌బాబు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి,తోడ్కొని వచ్చారు.అనంతరం మంత్రి నివాసానికి చేరుకున్నస్వామీజీ, ధన్వాదలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన మహాపూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజల అనంతరం భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు.భగవంతుడికి జయం అక్కర్లేదు.. భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారు.భగవంతుడు ఎక్కడో లేడని, మన హృదయాల్లోనే కొలువై ఉంటాడనిస్వామీజీపేర్కొన్నారు.మనం భగవంతుడిని పూలతో పూజించి,నైవేద్యం సమర్పిస్తామని,భక్తితో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మరూపంలో ఆరగిస్తారని వివరించారు. భగవంతుడికి జయం అవసరం లేదని,ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని అందిస్తారని అన్నారు. భగవంతుడిని కుటుంబ సభ్యుడిగా భావించి, మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు.కోరికలు కోరడంలోనూ నిస్వార్థం, సహేతుకత ఉండాలని హితవు పలికారు.మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా భగవంతునిపై విశ్వాసాన్ని కోల్పోకూడదని, ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు.బ్రిటిష్ కాలం నాటి తిరుపతి కథను వివరించిన స్వామీజీ భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుపతిలో జరిగిన ఒక కథను స్వామీజీ భక్తులకు వివరించారు. అప్పట్లో తిరుమల శ్రీవారికి నైవేద్యం సమర్పించే అర్చకులు,దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని వారే తింటున్నారని ఒక కలెక్టర్ అనుమానించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించాలనే సంకల్పంతో ప్రధాన అర్చకుడు, ఇతర అర్చకులతో కలిసి కలెక్టర్ సమక్షంలోనే నైవేద్యాన్ని సమర్పించారని చెప్పారు.తెర లేకుండా పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాన్ని కలెక్టర్ ముందు ఉంచగా,ముందుగా సమర్పించిన ఆహారానికి, తర్వాత తీసుకొచ్చిన నైవేద్యానికి తేడాకనిపించిందని వివరించారు.ఈ ఘటనతో భగవంతుడి మహిమను గుర్తించిన కలెక్టర్ అర్చకులను అభినందించారని స్వామీజీ పేర్కొన్నారు. భగవంతుడి లీలలు అపారమని,ఆయన సర్వాంతర్యామి అని ఈ కథనం ద్వారా వివరించారు.స్వామివారి రాకతో మంథని గడ్డ పులకించిందిధన్వాదలో కార్యక్రమం అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు దర్శనమిచ్చి,వారిని ఉద్దేశించి ప్రసంగించారు.స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం అన్నారు.రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూస్వామి వారు మంథని, ధన్వాద ప్రాంతంలో అడుగుపెట్టడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా మాట్లాడారు. "స్వామివారి దర్శన భాగ్యం లభించాలంటే ఎన్నో ఏళ్ల నిరీక్షించాల్సి వస్తుంది.ఒక్క క్షణం,రెండుక్షణాలుస్వామివారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం లభించడం కూడా గొప్ప అదృష్టం.గత రెండుమూడేళ్లుగా మా అమ్మ జయశ్రీ,నా సతీమణి, కుటుంబ సభ్యులు స్వామివారు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నాం.ఇన్ని రోజుల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది" అని పేర్కొన్నారు. ధన్వాదలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని స్థాపించుకున్న తర్వాత స్వామివారు అక్కడికి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషమని మంత్రి అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు శుభాశీస్సులు ఆశీర్వచనాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రముఖులు జిల్లా ఎస్పీ కలెక్టర్ ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు.

స్వామివారి పాదాలకు నమస్కరించి,మంథని ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల కష్టాలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలిస్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా మంథని,ధన్వాద ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రజల కష్టాలు తొలగిపోయి,అందరూ బాగుండాలని,ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని,ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎల్లప్పుడు మంథని ప్రాంతం పై స్వామివారి ఆశీస్సులు ఆశీర్వాదం ఉంటాయని మంత్రి తెలిపారు.స్వామి వారికి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి,జిల్లా కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్,స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత

- మంథని ప్రెస్ క్లబ్‌లో విషాద ఛాయలు



మంథని, నవంబర్ 01
(మీడియా టుడే):

మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతోహైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. సామాజిక స్పృహ, నిజాయితీ, నిర్భయ జర్నలిజం ఆయన ప్రత్యేకత. మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఓజ్జల శ్రీనివాస్ లింగాల సురేష్ దొరగోర్ల రవీందర్ కేసారపు రవి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

షాపింగ్ మాల్‌లో భద్రత గాలికి

40 నిమిషాలు లిఫ్ట్‌లో బంధీ!

ఎస్.ఎన్. ప్రైడ్ మాల్‌లో లిఫ్ట్ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు

కరీంనగర్ -- మీడియా టుడే -- నవంబర్ 1:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్.ఎన్. ప్రైడ్ మాల్‌లో లిఫ్ట్ అకస్మాత్తుగా నిలిచిపోవడంతో షాపింగ్‌కు వచ్చిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం షాపింగ్ కోసం వచ్చిన 11 మంది మహిళలు, చిన్నారులు బేస్‌మెంట్‌లోని లిఫ్ట్‌లో చిక్కుకుపోయి దాదాపు 40 నిమిషాల పాటు నరకయాతన అనుభవించారు.లిఫ్ట్‌లో మహిళలు, చిన్నారులు చిక్కుకుపోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బయట ఉన్నవారు మాల్ సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ సకాలంలో స్పందన కరువైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు లోపల ఉన్నవారే పలు ప్రయత్నాలు చేసి సుమారు 40 నిమిషాల తర్వాత లిఫ్ట్ నుంచి బయటపడ్డారు. అప్పటికే బయట ఉన్నవారు 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇంతటి పెద్ద వ్యాపార సంస్థలో వినియోగదారుల భద్రతకు సంబంధించిన లిఫ్ట్‌ల నిర్వహణపై కనీస శ్రద్ధ చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది. లిఫ్ట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం, లిఫ్ట్ వద్ద అత్యవసర సమయాల్లో స్పందించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచక పోవడం యాజమాన్యం నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వ్యాపారమే లక్ష్యంగా కాకుండా వినియోగదారుల ప్రాణాలు, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు.





సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మాల్‌లోని లిఫ్ట్‌ల భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు





రాయికల్-మీడియా టుడే-నవంబర్ 1:

రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ తెలిపారు. కబడ్డీ విభాగంలో బాలికల జట్టు మొదటి స్థానంలో, బాలుర జట్టు ద్వితీయ స్థానంలో...వాలీబాల్ విభాగంలో బాలికల జట్టు ద్వితీయ స్థానంలో నిలువగా జిల్లా విద్యాధికారి రాము ట్రోఫీలు అందజేశారు. ఈ నెల 4 వ తేదీన హైదరాబాద్ పోలీస్ అకాడమీ గండిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బాలికల విభాగంలో శాన్వి, భానుప్రియ, తన్వి.... బాలుర విభాగంలో మణిదీప్, రిశ్వంత్, చైతన్య పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.



‘ఆర్‌సీ 17’లో నాయికగా
సాత్విక వీరవల్లి ?

రామ్‌చరణ్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ‘రంగస్థలం’ వంటి బ్లాస్‌బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికై భారీ హైప్ క్రియేట్ అయింది. నేడు ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభం కానుంది. ‘ఆర్‌సీ 17’ అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన కథానాయికగా నటించేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. గతకొంతకాలంగా బాలీవుడ్ భామలు సారా అర్జున్, అనీత్ పడ్డా పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో తెలుగమ్మాయి సాత్విక వీరవల్లి కథానాయికగా ఖరారైందని తెలిసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న ‘ఆకాశంలో ఒక తార’ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవుతున్నదీ భామ. తొలి చిత్రం విడుదల కాకముందే ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో ఆమెను కథానాయికగా ఎంపిక చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో నిజానిజాలెంటో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

దక్షిణాది వారికే ఛాన్స్ ఇవ్వాలి



దక్షిణాది సినిమాల్లో ఉత్తరాది హీరోయిన్లకు ఎక్కువ అవకాశాలు రావడం వెనక వారి చర్మవర్ణమే కారణమని బాలీవుడ్ నటి రాధికా ఆప్టే అభిప్రాయపడింది. దక్షిణాది తారలు అందంతో పాటు అద్భుతమైన ప్రతిభాపాటవాలతో ఉంటారని, వారిని కాదని ఉత్తరాది వారిని ఎందుకు ఎంపిక చేసుకుంటున్నారని ప్రశ్నించింది. తాజా ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే తన అభిప్రాయం పూర్తిగా నిజం కాకపోవచ్చునని ఆమె పేర్కొన్నది. ‘నార్త్ హీరోయిన్లు బాగా తెల్లగా ఉంటారనే కారణంతో దక్షిణాదిలో ఎక్కువ అవకాశాలు వస్తాయని అనిపించేది. నా కలర్ కొంచెం నలుపు. అందుకే సౌత్‌లో ఎక్కువ అవకాశాలు రాలేదేమో. అయితే ఈ విషయంలో వివాదం సృష్టించడం నా ఉద్దేశ్యం కాదు. దక్షిణాది హీరోయిన్లు అద్భుతమైన ప్రతిభావంతులు. అన్ని భాషలను మాట్లాడగలుగుతారు. ముంబయి నుంచి నటీనటులను తీసుకొచ్చి వారి పాత్రలకు డబ్బింగ్ చెప్పించడం కంటే దక్షిణాది వారికే అవకాశాలు ఇవ్వడం మంచిదన్నది నా అభిప్రాయం’ అని రాధికా ఆప్టే చెప్పింది. భాష రాకపోతే పాత్రకు ఏమాత్రం న్యాయం చేయలేమని ఆమె అభిప్రాయపడింది.

హౌస్ నుంచి ఫోక్ సింగర్
ఝాన్సీ ఎలిమినేట్..

బిగ్‌బాస్ తెలుగు 10లో ఎనిమిదో వారం ఎలిమినేషన్ ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. ఈ వారం ఇద్దరు కంటెస్టెంట్లు హౌస్ నుంచి బయటకు వెళ్లాల్సి ఉండగా, శనివారం జరిగిన ఎపిసోడ్‌లో ఫోక్ సింగర్ ఝాన్సీ ఎలిమినేట్ అయ్యారు. ప్రేక్షకుల ఓటింగ్ ఆధారంగా ఆమెను బయటకు పంపిస్తున్నట్లు హోస్ట్ నాగార్జున ప్రకటించారు. ఆదివారం ఎపిసోడ్‌లో మరో కంటెస్టెంట్ ఎలిమినేషన్ ఉండటంతో హౌస్‌లో ఉత్కంఠ కొనసాగుతోంది. శనివారం ఎపిసోడ్‌లో కంటెస్టెంట్ల ఆటతీరును సమీక్షించిన నాగార్జున వారికి స్టార్స్ ఇచ్చారు. ఆశించిన స్థాయిలో ఆడలేదని భావించిన సుధీర్, ఝాన్సీ, ఆర్మే, నీతూలను జీరో స్టార్స్ విభాగంలో ఉంచారు. ఆర్మేను ఉద్దేశించి నాగార్జున మాట్లాడుతూ.. ‘నవరస మామ అంటారు.. కానీ నీలో శోక రసం మాత్రమే కనిపిస్తోంది’ అంటూ సెటైర్ వేశారు. మరోవైపు నరేశ్, రామ్ ప్రసాద్‌ల ఆటతీరును అభినందిస్తూ వారికి ఐదు స్టార్స్ ఇచ్చారు. వర్షిణికి మొదట మూడు స్టార్స్ ఇచ్చిన నాగార్జున, ఆ తర్వాత ఆమెను జీరో స్టార్స్ విభాగానికి మార్చారు. దీనికి కారణం శివకుమార్ గురించి వర్షిణి, ముకేశ్, సుధీర్, రోహిత్ కలిసి రహస్యంగా మాట్లాడుకున్న సంఘటన. ఈ నలుగురి సంభాషణకు సంబంధించిన వీడియోను నాగార్జున హౌస్‌మేట్స్‌కు చూపించారు. ఆ వీడియోలో శివకుమార్ గురించి రోహిత్, ముకేశ్ చేసిన వ్యాఖ్యలతో పాటు, కొన్ని పదాలను సుధీర్, వర్షిణి పరోక్షంగా ప్రస్తావించిన తీరు కనిపించింది. ఆ పదాల అర్థం ఏమిటని నాగార్జున ప్రశ్నించగా, వారు సమాధానం చెప్పేందుకు ఇబ్బంది పడ్డారు. మీరే చెప్పడానికి ఇబ్బంది పడుతున్నప్పుడు, ఆ మాటలు విన్న ప్రేక్షకులు ఎలా భావిస్తారో ఆలోచించారా? అంటూ నాగార్జున వారిని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వర్షిణికి ఇచ్చిన మూడు స్టార్స్‌ను జీరోకు తగ్గించారు. ఇదే ఎపిసోడ్‌లో త్రిగుణ్‌కు సంబంధించిన మరో వీడియోను నాగార్జున చూపించారు. ఇతర కంటెస్టెంట్లు తన గురించి రహస్యంగా ఏమనుకుంటున్నారో తెలుసుకునే అవకాశాన్ని ఆయనకు కల్పించారు. ఈ వీడియోలో వర్షిణి మాట్లాడుతూ.. త్రిగుణ్ బలహీనతపై దెబ్బ కొడతానని, తాను కొడితే అతను తట్టుకోలేడని వ్యాఖ్యానించినట్లు కనిపించింది. దీనిపై త్రిగుణ్ స్పందిస్తూ.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ విషయంపై మాట్లాడతానని నాగార్జునకు తెలిపారు. మరోవైపు త్రిగుణ్ ఆటతీరును నాగార్జున అభినందించి, అతడికి ప్రత్యేక బహుమతి అందించారు. చివర్లో జరిగిన ఎలిమినేషన్ ప్రక్రియ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. త్రిగుణ్ కుండలను పగలగొట్టగా, అందులో ఝాన్సీ ఫొటో కనిపించలేదు. దీంతో ఆమె ఎలిమినేట్ అయినట్లు నాగార్జున ప్రకటించారు. అయితే అంతకుముందు ముకేశ్ తన మ్యాజిక్ పవర్‌ను ఉపయోగించి సుధీర్‌ను సేవ్ చేశాడని, ఆ అవకాశం లేకపోతే ఝాన్సీ స్థానంలో సుధీర్ ఎలిమినేట్ అయ్యేవాడని నాగార్జున వెల్లడించారు.

అదే జీవితం కాదు!

సోషల్‌మీడియా ద్వారా బయటికొచ్చే కొన్ని విషయాల ఆధారంగా వ్యక్తులపై అభిప్రాయాలు ఏర్పరచుకోవద్దని, తెరవెనక ఏం జరిగిందో తెలుసుకోకుండా ప్రతీ విషయాన్ని నెగెటివ్ కోణంలో చూడటం మానుకోవాలని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ కోరింది. ఈ మేరకు ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. కేవలం సోషల్‌మీడియానే జీవితం కాదని, దానికి అవతల వ్యక్తులు ఎన్నో బాధ్యతలు, సమస్యలతో ఒత్తిడికి గురువుతుంటారని ఆమె వ్యాఖ్యానించింది. ‘సోషల్‌మీడియాలో అభిమానులతో నిజాయతీగా ఉంటా ను. అయితే నా మానసిక ప్రశాంతతను కోల్పోయే ఎలాంటి చర్యల్ని నేను అనుమతించను. కొందరు అభిమానులు తమ కామెంట్లకు స్పందించడం లేదని, రీప్లై ఇవ్వడం లేదని అంటుంటారు. ఈ పద్ధతిని మానుకోవాలి’ అని అనుపమ పరమేశ్వరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నది. ప్రస్తుతం తెలుగులో ఈ భామ ‘భోగి’ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103